హైదరాబాద్ వార్త

అసెంబ్లీ సమావేశాలకు వచ్చిన మాజీ సిఎం ,ప్రతిపక్ష నాయకుడు కెసిఆర్‌కు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలుకుతున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, చిత్రంలో ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, తదితరులు ఉన్నారు.







సచివాలయంలోని నల్ల పోచమ్మ దేవస్థానం బోనాల వండుగలో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ మరియు బోనాలతో చిన్నారులు

# బడ్జెట్‌లో నగరానికి భారీ కేటాయింపులు

-జిహెచ్ఎంసిలో మౌలిక వసతులకు 3065కోట్లు
-వాటర్‌వర్క్స్ -3385కోట్లు, హెచ్ఎండిఏ -500కోట్లు
-మెట్రో రైల్‌కు రూ.1100కోట్లు, హైడ్రా సంస్థకు రూ.200కోట్లు
-మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్ట్ రూ.1500కోట్ల కేటాయింపు



**హైదరాబాద్,జూలై 25,ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధానిపై బడ్జెట్‌లో ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. హైదరాబాద్ మహానగర అభివృద్ధికి ఎన్నడూ లేనివిధంగా రూ.10వేల కోట్లు కేటాయించింది. దేశంలోని ప్రధాన నగరాల్లో ఒకటైన హైదరాబాద్ అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు నిధుల కేటాయింపుపై ప్రత్యేక దృష్టి సారించింది. పారిశుద్యం, ముగురునీరు, నాగునీటి వ్యవస్థలు గత పదేళ్లలో అత్యంత నిర్లక్ష్యానికి గురైన ట్లు విమర్శించిన ప్రభుత్వం మితిమీరిన కాలుష్యంతో మూసీ, హుస్సే న్‌సాగర్ విషతుల్యంగా మారాయని తెలిపింది. ఈసందర్బంగా విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను గురువారం ఆయన అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. హైదరాబాద్ నగరానికి మొత్తంగా 10వేల కోట్లు కేటాయించగా అందులో జిహెచ్ఎంసిలో మౌలిక వసతుల కల్పనకు 3065 కోట్లు , మెట్రో వాటర్ వర్క్స్ రూ. 3385 కోట్లు, మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్ట్ రూ. 1500కోట్లు, ఆర్ ఆర్ఆర్ ప్రాజెక్టు 1525కోట్లు, శంషాబాద్ విమానా శ్రయ వరకు మెట్రో విస్తరణ రూ.100కోట్లు, పాతబస్తీ మెట్రో విస్తరణకు రూ. 500కోట్లు, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు రూ.500కో ట్లు, ఔటర్ రింగ్‌రోడ్డుకు రూ.200 కోట్లు, హైడ్రా సంస్థకు రూ.200కోట్లు కేటాయించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న చారిత్రాత్మక నగరం హైదరాబాద్‌కు మరింత ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. హైదరాబాద్‌లో ఉద్యోగ, ఉపాధి పొందుతున్న వారికి కార్యాలయాలకు దగ్గరగా ,శాటిలైట్ టౌన్‌షిప్‌లను ప్రోత్స హిస్తాం. ఈటౌన్‌షిప్‌లలో సరసరమైన ధరల్లో పేద,మధ్యతరగతి వారికి అనుకూలమైన నివాసగృహాల నిర్మాణాలు అందించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం మూడు కారిడార్లలో మెట్రో సౌకర్యం ఉండగా వివిధ వర్గాల అవసరాలను తీర్చడంతోపాటు నగరంలోని అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం 78.4కి.మీ పొడవున్న 5అదనపు కారిడార్లను రూ.24,042కోట్లతో అభివృద్ధి పరుస్తుందన్నారు. ఇందులోభాగంగా మెట్రో రైల్‌ను పాతబస్తీకి పొడిగించి దానిని శంషాబాద్ విమానాశ్రయానికి అనుసంధానం చేస్తామన్నారు. అలాగే ప్రస్తుతం ఉన్న కారిడార్లను నాగోల్‌నుంచి ఎల్బీనగర్ వరకు విస్తరిస్తామన్నారు. ఎల్‌బినగర్ చాంద్రాయణగుట్ట స్టేషన్ ఇంటర్ ఛేంజ్ స్టేషన్లగా అభివృద్ది చేస్తామని మియాపూర్ నుంచి పటాన్‌చెర్వుకు, ఎల్‌బినగర్ నుంచి హయత్‌నగర్ వరకు మెట్రో రైల్ సౌకర్యం పొడిగించాలని ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు.

**ఓఆర్ఆర్ సరిహద్దుగా కోర్అర్బన్ రీజియన్..**

ఔటర్ రింగ్‌రోడ్‌ను సరిహద్దుగా పరిగణించి ు కోర్ అర్బన్ రీజియన్‌గా గుర్తించి వాటి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఓఆర్ఆర్ పరిధిలో విపత్తుల నిర్వాహణకు ఒక ఏకీకృత సంస్థ హైడ్రా ఏర్పాటు జిహెచ్ఎంసి సహా హైదరాబాద్ రంగారెడ్డి మేడ్చల్ -మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాలుదిని పరిధిలోకి వస్తాయన్నారు. పట్టణ విపత్తులను నివారించడానికి ,వాటిని ఎదర్కొనడానికి తీసుకోవాల్సి న చర్యలను చేపట్టడంతోపాటు, ఎటువంటి విపత్కర పరిస్థితినైనా తక్షణ చర్యలు తీసుకునే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయం ,ఈవ్యవహారాలను పర్యవేక్షించే బాధ్యత హైదరాబాద్ విపత్తు నివారణ, ఆస్తుల పరిరక్షణ సంస్థ చేస్తుంది. ఈసంస్థలో ఆస్తుల పరిరక్షణకు ,విపత్తుల నివారణకు ప్రత్యేక విభాగాలు పనిచేయనున్నాయి.

## హైడ్రాకు నిధుల కేటాయింపు సంతోషకరం : సాఫ్ట్‌వేర్ ఉద్యోగి స్వాతి



సాఫ్ట్‌వేర్ ఉద్యోగి స్వాతి

**గచ్చిబౌలి, జూలై 25 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం వివిధ విభాగాలను కలుపుతూ నూతనంగా ఏర్పాటు చేసిన హైడ్రా వ్యవస్థకు 200కోట్లు కేటాయించడం ఆహ్వానించదగ్గ విషయం. ముఖ్యంగా విపత్తుల సమయంలో, సమస్యల పరిష్కారం కోసం నగరంలోని ట్రాఫిక్, పోలీసు, జీహెచ్ఎంసీ, ఇంజనీరింగ్ తదితర విభాగాలతో ఏర్పాటు చేసిన హైడ్రాకు నిధుల కేటాయింపుతో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసే ఆస్కారం ఉంది. వర్షాలు పడిన సమయంలో నగర రహదారులపై ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా హైడ్రా వ్యవస్థ వెంటనే స్పందించే అవకాశం ఉంది. హైదరాబాద్ మహానగర అభివ ృద్ధికి పెద్దపీట వేస్తూ 10వేల కోట్ల రూపాయల నిధులను ఈ బడ్జెట్‌లో కేటాయించడం సంతోషకరం. జీహెచ్ఎంసీ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి వ్యవస్థ కోసం నిధులు కేటాయించారు. కాగా మెట్రో విస్తరణ, రీజనల్ రింగురోడ్డు కోసం ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించకపోవడం అసంత ృప్తికి గురిచేసింది. నగరవాసులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న మూసీ సుందరీకరణ కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. త్వరలోనే మూసీ ప్రక్షాళన, సుందరీకరణ జరుగుతుందని ఆశిద్దాం.

## చోరీ సెల్‌ఫోన్ రికవరీల్లో సైబరాబాద్ పోలీసుల రికార్డ్

### -30 రోజుల్లో 345 చారవాణులు రికవరీ



**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:** చారవాణులు మన జీవితంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని, వ్యక్తిగత, అధికారిక సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆదునీకరించి భద్రపరిచే సాధనాలుగా సెల్‌ఫోన్స్ మారాయని సైబరాబాద్ క్రైమ్ బ్రాంచ్ డీసీపీ నరశింహ అన్నారు. గురువారం కమీషనరేట్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ...పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను బాధితులకు తిరిగి అందజేసినట్లు తెలిపారు. 30 రోజుల్లో దొంగతనానికి గురైన 345 సెల్‌ఫోన్ల ఆచూకీ కనిపెట్టే క్రమంలో పోలీసు బృందాల్లో ఐటీ సెల్, సామాజిక టీమ్ సిబ్బంది కృషి ఎంతో ఉందని చెప్పారు. సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్ సాయంతో పోయిన సెల్‌ఫోన్లను ట్రాక్ చేయడం సులువైందన్నారు. ఈ బృందాల్లో పని చేసిన క్రైమ్ బ్రాంచ్ ఏసీపీ కళింగరావు, ఐటీ సెల్ ఇన్స్‌పెక్టర్ జగదీశ్వర్‌లను అభినందించారు. ఎవరి ఫోనైనా చోరీకి గురైతే ఆలస్యం చేయకుండా స్థానిక పోలీస్ స్టేషన్‌లో గానీ, ఆన్‌లైన్ సీఈఐఆర్ పోర్టల్‌లో గానీ ఫిర్యాదు చేయమని చెప్పారు.

## మాదాపూర్ రేవ్‌పార్టీపై పోలీసు దాడులు

### -విదేశీ మద్యం, డ్రగ్స్ పట్టివేత

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:** మాదాపూర్‌లో జరిగే రేవ్ పార్టీపై పోలీసులు దాడులు చేశారు. సైబర్ టవర్స్ దగ్గర క్లౌడ్ నైన్ హోమ్స్ అపార్ట్‌మెంట్ మీద తెలంగాణ టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేసి విదేశీ మద్యంతో పాటు కొకైన్, ఎండీఎంఏ, ఇతర డ్రగ్స్ పట్టుకున్నారు. రేవ్ పార్టీ జరుగుతోందని ముందస్తు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలంలో దాడులు చేయగా 14 మంది యువకులు, 6 మంది మహిళలు పట్టుబడ్డారు. వీరిలో రేవ్‌పార్టీ నిర్వహకుడు నాగరాజ్ యాదవ్, ఈవెంట్ మేనేజర్ కిశోర్‌లతో పాటు మరో నలుగురిపై కేసులు నమోదు చేసిన పోలీసులు మిగతా వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఘటనా స్థలంలో ఒక గ్రాము కొకైన్, రెండు గ్రాముల ఎండీఎంఏ, ఓజీ ఖుష్ వంటి డ్రగ్స్ దొరకడంతో, పట్టుబడిన వారిలో కొందరు మత్తు పదార్థాలు తీసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. గోవా నుంచి ఈ డ్రగ్స్ వచ్చినట్లు సమాచారం. మొత్తం రూ.1.25లక్షలు విలువ చేసే విదేశీ మద్యాన్నీ, డ్రగ్స్‌నీ, ఒక కారునీ సీజ్ చేశారు. బేగంపేటకు చెందిన నాగరాజ్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ఈ రేవ్ పార్టీ ఏర్పాటు జరిగినట్లు తెలుస్తోంది.

## ఆర్థిక సమస్యలతో తల్లి కొడుకుల ఆత్మహత్య

**ఎల్.బి.నగర్, జూలై 25 ప్రభాతవార్త:** ఆర్థిక సమస్యలతో తల్లి కొడుకుల ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఒంగోలుకు చెందిన గంజి శివ, పద్మ(38) దంపతులు తమ ఇద్దరు కొడుకులతో కలిసి బతుకుదెరువు కోసం నగరానికి వచ్చారు. కొత్తపేట ఎస్ఎల్ఆర్ కాలనీలో వారు నివాసం ఉంటున్నారు. అయితే కొద్ది నెలల క్రితం పద్మ భర్త శివ అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో పద్మ ఇద్దరు కుమారులను తానే పోషిస్తుంది. ఇంటి పెద్ద లేకపోవడం కుటుంబ పోషణ భారం కావడంతో తల్లి పద్మ ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక బుధవారం రాత్రి ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య పాల్పడింది. అయితే రాత్రి ఇంటికి వచ్చిన పెద్ద కుమారుడు వంశీ(18) తల్లి మృతదేహాన్ని చూసి షాక్కు గురయ్యాడు. ఊరికి వేలాడుతున్న తల్లి మృతదేహాన్ని చూసి తట్టుకోలేక వంశీ కూడా ఫ్యాన్‌కు ఉరివేసుకొని తను చాలించాడు. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఐడియల్ కళాశాలలో శివ బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న చిన్న కుమారుడు బంధువుల ఇంటికి వెళ్ళాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

### తక్కువ రేటుకు బంగారం అమ్ముతామంటూ తిరుగుతున్న యువకులు అరెస్ట్..

**పంజగుట్ట, జూలై25 (ప్రభాతవార్త):** తక్కువ రేటుకు బంగారం అమ్ముతామంటూ బురిడీ కొట్టించబోయిన ఇద్దరు యువకులను పంజగుట్ట పోలీసులు అదుపులోకితీసుకుని వారిపై కేసు నమోదు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పంజగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో ఇద్దరు యువకులు బుధవారం తక్కువ రేటుకు బంగారం అమ్ముతామంటూ నకిలీ బంగారం చూపిస్తూ పలు ఇళ్ల వద్దకు వెళ్లారు, ఓ వ్యక్తి ఇంటి వద్దకు వచ్చి ఈ విధంగా బురిడీ కొట్టించబోగా వారికి అనుమానం వచ్చి పంజగుట్ట పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకోగా తాము దొంగ బంగారంతో బురిడీ కొట్టించాలనే విషయాన్ని ఒప్పుకున్నారు.దీంతో వినయ్, విశాల్ అనే ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసి గురువారం రిమాండ్‌కు తరలించారు

## రాష్ట్ర బడ్జెట్‌పై నిపుణుల అభిప్రాయాలు

### విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసే బడ్జెట్ : ప్రొ.మల్లేశం



ప్రొ.మల్లేశం

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తి స్థాయి బడ్జెట్‌లో విద్యారంగానికి, యూనివర్సిటీలకు అరకొర నిధులు ఎటాయించడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీలకు పెద్ద పీటవేస్తామని చెప్పిన విధంగా బడ్జెట్‌లో నిధులు కెటాయించలేదు. యూనివర్సిటీల్లో రిక్రూట్ మెంట్‌లేదు, స్కాలర్‌షిప్‌లు అందక వసతులు లేక విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కేవలం 7.3 శాతం ఇది గత ఓటాన్ బడ్జెట్‌లో కెటాయించిన బడ్జెట్ కంటె తక్కువ అన్నారు. ప్రతి గ్రామానికి ఒక గురుకుల పాఠశాల అన్నారు అది ఎక్కడ కనిపించలేదన్నారు.

### సంక్షేమానికి పెద్దపీట వేసే బడ్జెట్ : డా.మోహన్‌రావు



కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో సంక్షేమానికి పెద్ద పీటవేయడం మంచి పరిణామమే కాని ఉచిత పథకాలు ఎక్కడైతే అనివార్యమో అక్కడే అమలు చేయాలని లేకుంటే రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి కుంటు పడే ప్రమాదం ఉందని డా. మోహన్ రావు పేర్కొన్నారు. ఈ బడ్జెట్ వైద్యరంగానికి, రైతులకు పెద్ద పీటవేయడం శుభ పరిణామం అన్నారు.కౌలు రైతులను కూడా ఆదుకుంటే బాగుండే దన్నారు. మెట్రో విస్తరణ కోసం బడ్జెట్‌లో కెటాయింపులు, ఎకో టూరిజం అభివృద్ధికి నిధులు ఎటాయించడం సరైన నిర్ణయం అన్నారు.

### ఈ బడ్జెట్ మహిళలకు పూర్తిగా నిరాశే : డా.లక్కరాజు నిర్మల



ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ మహిళలకు నిరాశపరిచేలా ఉంది.మేనిఫెస్టోలో చెప్పిన విదంగా రూ.4వేల పెన్షన్ ఎక్కడ అని ప్రశ్నించారు. మహాలక్ష్మిపథకానికి అధిక నిధులు కెటాయించలేదన్నారు. మహిళలకు ఇస్తామన్న రూ. 2500 ప్రస్థావన ఎక్కడలేదన్నారు. బడ్జెట్‌లో సినియర్ సిటిజ న్స్‌కోసం ఉచిత బస్సు సౌకర్యం, రాయితీలు ఉంటే బాగుండే అన్నా రు. బ్రాహ్మణ అసోసియేషన్లకు ఓసీలకు న్యాయం జరుగాల్సి న అవస రం ఉందన్నారు.

## కమిషనర్‌పై కలెక్టర్‌కు బండ్లగూడ మేయర్ ఫిర్యాదు



బండ్లగూడ జాగీర్ కమీషనర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ ప్రతిమాసింగ్‌కు ఫిర్యాదు చేస్తున్న మేయర్, డిప్యూటీ మేయర్, కౌన్సిలర్లు

**నార్సింగి, జూలై 25 ప్రభాతవార్త :** అత్యవసర కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించకుండా, మా సూచనలు పాటించకుండా ఒంటెద్దు పోకడలు పోతున్న బండ్లగూడ కార్పోరేషన్ కమీషనర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్‌కు మేయర్ లతాగౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, కార్పోరేటర్లు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండ్లగూడ కార్పోరేషన్ నిధులతో చేపడుతున్న అభివృద్ది పనుల ప్రారంభోత్స వంలో మేయర్, డిప్యూటీ మేయర్, కార్పోరేటర్లు లేకుండానే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తో ప్రారంభింపచేయడం తమను అవమానించడమే అవుతుందన్నారు. కార్పోరేషన్ పరిధిలో వీధి దీపాల సమస్య తీవ్రంగా ఉందని, ఈ సమస్యపై చర్చించి నిర్ణయం తీసుకునేందుకు అత్యవసర కౌన్సిల్ సమావేశం పెట్టాలని కోరినా కమీషనర్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటూ మమ్ములను పట్టించుకోవడం లేదన్నారు. కమీషనర్, ఏఈలు ప్రజల సమస్యల పరిష్కారం కోసం కౌన్సిల్ సమావేశంలో చర్చించి, నిర్ణయాలు తీసుకుందామని కోరితే సమావేశాన్ని వాయిదా వేశారని తెలిపారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వారిలో కార్పోరేటర్లు చంద్రశేఖర్, ప్రశాంత్ నాయక్, రవీందర్‌రెడ్డి, నికిలారెడ్డి, ఆసియా, సంతోషిరెడ్డిలు ఉన్నారు.

## నకిలీ పత్రాలతో మరొకరికి రిజిస్ట్రేషన్

**కొంపల్లి, జూలై 25, ప్రభాతవార్త** ఒక మహిళ ఇంటి స్థలంపై నకిలీ పత్రాలు సృష్టించి మరొకరి పేరుపై రిజిస్ట్రేషన్ చేసిన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సరాయి కృష్ణ, కమ్మరి కుమార్ అనే ఇద్దరు వ్యక్తులు వారికి తెలిసిన సుబ్బారావు, ఒక మహిళలతో కలిసి ప్రగతినగర్ వాసవి లేఅవుట్, సెక్టార్ -4లోని సర్వే నెంబర్ 160/పి, 182/పి, 159/పి నందు ప్లాట్ నెంబర్ 135 (244-44 చదరపు గజాల) విస్తీర్ణం గల లాగిశెట్టి జయశ్రీ పేరు యొక్క ఖాళీ స్థలాన్ని డాక్యుమెంట్స్ ఫోర్జరీ చేసి, జయశ్రీ స్థానంలో ఒక మహిళను పెట్టి జయశ్రీ యొక్క ఒరిజనల్ ఆధార్‌కార్డ్‌లో ఆమె ఫోటో స్థానంలో ఒక మహిళ ఫోటో పెట్టి ఆధార్ నంబర్ కూడా వేరుగా పెట్టి ఆ స్థలాన్ని సరాయి కృష్ణపేరు మీద సబ్ రిజిస్టర్ ఆఫీసర్ కుత్బుల్లాపూర్ నందు రిజిస్ట్రేషన్ చేయించుకొన్నారు. ఈ విషయం తెలుసుకున్న బాధితురాలు జయశ్రీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులకు కేసు నమోదు చేసి నిందితులు సరాయి కృష్ణ పేరు మీద సబ్ రిజిస్టర్ ఆఫీసర్ కుత్బుల్లాపూర్ నందు రిజిస్ట్రేషన్ చేయించుకొన్నారు. ఈ విషయం తెలుసుకున్న బాధి తురాలు జయశ్రీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి నిందితులు సరాయి కృష్ణ, కమ్మరి కుమార్‌లను గురువారం అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

## జిహెచ్ఎంసికి రూ.3065 కోట్లు కేటాయించడం హర్షణీయం

### -మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



**హైదరాబాద్,జూలై 25,ప్రభాతవార్త:** రాష్ట్రబడ్జెట్‌లో జిహెచ్ఎంసి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం 3065కోట్లు కేటాయించడం హర్షనీయమని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఒప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు అన్నిరంగాల్లో అభివృద్ధి సంక్షేమం రెండు సమానంగా బడ్జెట్‌లో కేటాయించడం మంచి పరిణామం అన్నారు. మెరుగైన రవాణా వ్యవస్థ, మెట్రో రైలు విస్తరణ, మూసి పరివాహక ప్రాంతాల్లో అభివృద్ధికి దోహదపడేవిధంగా నిధులు కేటాయింపు జరిగిందన్నారు.ఇది దేశంలో హైదరాబాద్‌ను దేశంలోనే ప్రసి ద్ది నగరంగా తీర్చిదిద్దేందుకు దోహదపడుతుందన్నారు. ఈసందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టివిక్రమార్కకు ధన్యవాదాలు తెలిపారు.

## సబ్బండ వర్గాలకు న్యాయం చేసే బడ్జెట్

**- కూన శ్రీశైలం గౌడ్**

**జీడిమెట్ల, జూలై 25, ప్రభాతవార్త**

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,ఆర్థిక మంత్రి మల్లు బట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్ సబ్బండ వర్గాలకు న్యాయం చేసే విధంగా ఉందని, ప్రజా రంజక బడ్జెట్ అని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. బడ్జెట్‌లో హైదరాబాద్ నగర అభివృద్ధికి పదివేల కోట్ల రూపాయలు కేటాయించడం హర్షనీయమన్నారు. ఆరు గ్యారంటీల అమలుతో పాటు, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఈ బడ్జెట్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ విధ్వంసం నుండి ఇప్పుడిప్పుడే తెలంగాణ కోలుకుంటుందన్నారు. ఈ బడ్జెట్ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి మరింత ఉపశమనం కలిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథాన ముందుకు సాగడానికి ఈ బడ్జెట్ ఎంతగానో దోహదపడుతుం దన్నారు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్కకు కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బొడ్రాయి పండుగలో కొలన్ హన్మంత్‌రెడ్డి..



కొలన్ హన్మంత్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**జగద్గిరగిగుట్ట, జూలై 25, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని మైసమ్మ నగర్‌లో జరిగిన బొడ్రాయి పండుగకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రటరీ రవీందర్, వైస్‌ప్రెసిడెంట్ శ్రీనివాస్ చారీ, పిల్లి ఆంజనేయులు, వెఘగౌడ్, కళ్యాణ్, మధుసూదన్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐ మల్లేష్‌ను కలిసిన గుబ్బల లక్ష్మీనారాయణ



సీఐ మల్లేష్‌ను సత్కరిస్తున్న గుబ్బల లక్ష్మీనారాయణ

**జీడిమెట్ల, జూలై 25, ప్రభాతవార్త**

జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌కు నూతనంగా విచ్చేసిన జీడిమెట్ల సిఐ మల్లేష్‌ని గురువారం ఎస్ఐ హరీష్, టిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, ఎస్ఆర్ నాయక్ నగర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పూర్ణచంద్రగుప్త, కుదుపూడి వెంకటేష్, శివశంకర్‌లు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో అసాంఘీక కార్యక్రమాలు ఎక్కువ అవుతుండడం, గంజాయి, ఇతరత్రా సమస్యల గురించి మాట్లాడడం జరిగింది. అందుకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ మల్లేష్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కొరకు కాలనీ పెద్దలతో మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం దిశగా ముందుకు సాగుదామని సీఐ మల్లేష్, ఎస్ఐ హరీష్‌లు హామీ ఇచ్చారు.

## వైభవంగా జగదాంబిక మహంకాళి అమ్మవారికి ఆరవపూజ



గోల్కొండ జగదాంబిక అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

**మెహిదీపట్నం, జూలై 25, ప్రభాతవార్త :**

గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతన్నాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. చల్లంగా చూడుతల్లి అంటూ వేడుకున్నారు. ఆశాడమాస బోనాల ఉత్సవాల్లో భాగంగా జగదాంభిక మహంకాళి అమ్మవారికి గురువారం ఆరవ పూజ సందర్భంగా కల్లుసాక, గుమ్మడి కాయల సమర్పనతో పాటు భారీ తొట్టెల, వడిబియ్యం, పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. భక్తులు బారీగా తరలి రావడంతో గోల్కొండ పరిసర ప్రాంతాలన్ని ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోల్కొండ జగదాంభిక అమ్మవారికి పట్టు వస్త్రాలు, ఒడి బియ్యం సమర్పించారు. ఈ పూజల్లో హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నామని రాజు, లక్ష్మీనారాయణ, రమేష్, రంగాచారి, అమరేందర్, టి. సంతోష్, మహిళా కమిటీ అధ్యక్షురాలు ముత్యాల దుర్గారాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.స్వాతి, వైస్ ప్రెసిడెంట్ కౌకుంట్ల భాగ్య, సలహాదారులు ఆర్.శాంతపారిజాతం సభ్యులు భార్గవి హారిక, వరలక్ష్మి, ఉమా, ఫన్నీ, అనురాధ భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాల్యం నుంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

**-ఇన్‌స్పెక్టర్ రుద్విర్‌కుమార్**



విద్యార్థులను అభినందిస్తున్న నాచారం ఇన్‌స్పెక్టర్ రుద్వీర్ కుమార్

**నాచారం, జూలై 25 ప్రభాతవార్త:** విద్యార్థులు బాల్యం నుంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని నాచారం ఇన్స్‌పెక్టర్ రుద్వీర్‌కుమార్ పేర్కొన్నారు. నాచారంలోని కమలా మెమోరియల్ హైస్కూల్లో గురువారం సందడిగా స్కూల్ క్యాబినెట్ కార్యక్రమాన్ని కరస్పాండెంట్ రిజ్వాన్ అన్సారే అద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఇన్స్‌పెక్టర్ రుద్వీర్ కుమార్ హాజరయ్యారు. క్యాబినెట్‌లో నూతనంగా ఎన్నుకున్న విద్యార్థులను అభినందించి బ్యాడ్జ్‌లను కట్టి క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. అనంతరం కరస్పాండెంట్ రిజ్వాన్ అన్సారే మాట్లాడుతూ రెడ్‌రోసెస్, ఫ్లామెక్స్, డాఫిడెల్స్, బ్లూబెల్స్ వంటి పేర్లతో గ్రూప్ సెలక్షన్స్ నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులతో కార్యదక్షత, రేపటి తరానికి నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు తమ స్కూల్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జాహెదా అన్సారేతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండియన్ బ్యాంక్ ఉద్యోగుల ధర్నా



ఇండియన్ బ్యాంక్ ఎదుట ధర్నా చేస్తున్న

**సైఫాబాద్, జులై 25 ప్రభాతవార్త:**

ఇండియన్ బ్యాంక్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని వివిధ శాఖల్లో అవసరమైన మేరకు సిబ్బందిని, అధికారులను నియమించాలని డిమాండ్ చేస్తూ గురువారం సాయంత్రం లిబర్టీ వద్దగల ఇండియన్ బ్యాంక్ రీజినల్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు. సిబ్బంది ధర్నా నిర్వహించారు. ఇండియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ (టిజి, ఎపి) ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో పాల్గొన్న సిబ్బంది, ఉద్యోగులు ప్లకార్డులను చేబూని బ్యాంక్‌లలో ఉద్యోగులను, సిబ్బంది నియమించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి, ఎపి, తెలంగాణ బ్యాంక్ ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి బి.ఎస్.రాంబాబు మాట్లాడుతూ ఇండియన్ బ్యాంక్‌కు చాలా శాఖలు ఉన్నాయని, ఒకే క్లరికల్ సిబ్బందితో కొనసాగుతున్నాయని చెప్పారు. కొన్ని శాఖల్లో క్లరికల్ సిబ్బంది లేకుండానే పనిచేస్తున్నాయని, అధికారులే తాళాలు పట్టుకుని నగదు కార్యకలాపాలు నిర్వహించే దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాలలో క్లరికల్ స్టాఫ్, సబార్డినేట్ స్టాఫ్, స్వీపర్లును తగిన సంఖ్యలో నియమించాలని, బ్యాంక్‌లో ఖాళీగా ఉన్న పర్మినెంట్ ఉద్యోగాల్లో ఇప్పటికే పనిచేస్తున్న క్యాజువల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. క్యాజువల్ ఉద్యోగులకు బోనస్ చెల్లించకుండా బ్యాంక్ యాజమాన్యం అనుసరిస్తున్న వైఖరిని ఆయన తీవ్రంగా ఖండించారు. కనీస వేతనాల చట్ట ప్రకారం క్యాజువల్ ఉద్యోగులకు కనీస వేతనాలు చెల్లించాలని, బోనస్ చట్ట ప్రకారం అర్హులైన ఉద్యోగులకు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎపి, టిజి) అధ్యక్షుడు ఎం.ఎస్. కుమార్ అధ్యక్షత వహించగా, ప్రధాన కార్యదర్శి పి.వి.కృష్ణారావు, సంయుక్త కార్యదర్శి జి.నల్లప్పరెడ్డి తదితరులు ప్రసంగించారు. అనంతరం వారు ఫీల్డ్ జనరల్ మేనేజర్, జోనల్ మేనేజర్‌కు వినతి పత్రాలను అందజేశారు.

# 30న జిహెచ్‌ఎంసి కార్మికులు 'చలో అసెంబ్లీ ప్రదర్శన'



సమావేశంలో మాట్లాడుతున్న ఎం.నర్సింహ్మా

**సైఫాబాద్, జులై 25 ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసి ఉద్యోగులకు వేతన సవరణ చేయాలని, నాలుగు డిఎలు చేల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న 'చలో అసెంబ్లీ' ప్రదర్శన నిర్వహిస్తున్నామని ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా చెప్పారు. జిహెచ్‌ఎంసి ఎంప్లాయిస్ అండ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం జిహెచ్‌ఎంసి ప్రాంగణంలోని ఎఐటియుసి కార్యాలయంలో జరిగిన ఉద్యోగుల, కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిహెచ్‌ఎంసిలో ఉద్యోగుల సంఖ్య రోజురోజుకు తగ్గిపోతున్నదని, కాంట్రాక్ట్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదని దీంతో ప్రభుత్వ ఉద్యోగులకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు పనిభారం పెరిగిపోతున్నదని, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిహెచ్‌ఎంసిలో రోజురోజుకు జనాభా సంఖ్య పెరిగిపోతున్నదని, పెరిగిన జనాభాకు అనుగుణంగా ఉద్యోగులను నియమించాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యేసురత్నం మాట్లాడుతూ 30వ తేదీన జరిగే చలో అసెంబ్లీ ప్రదర్శనను ఉద్యోగులు, కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి యూనియన్ అధ్యక్షుడు కుమార్ అధ్యక్షత వహించగా, సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి యాదయ్య, నాయకులు పి.వెంకటయ్య, వనం జైపాల్‌రెడ్డి, బొడ్డుపల్లి కిషన్, లడ్డులాల్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బోనాల జాతర ఉత్సవాలు



శ్రీ పైనీరు ముత్యాలమ్మ అమ్మ వారికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**చార్మినార్,జులై 25 ప్రభాతవార్త :**

ఆషాడ మాసం సందర్భంగా దూద్‌బౌలి ఉందాబజార్‌లోని శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయంలో 33వ వార్షిక బోనాల జాతర ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి .27వ తేదీ శనివారం రోజున దేవాలయంలో కుంకుమార్చన,అమ్మవారి తొట్టెల ఊరేగింపు,28వ తేదీ ఆదివారం అమ్మ వారికి బోనాల సమర్పణ,29 వ తేదీన అమ్మవారి ఘటం ఊరేగింపు,30వ తేదీన మహా అన్న ప్రసాదం తదితర కార్యక్రమాలు జరుగుతాయని మందిరం కమిటి చైర్మన్ దోరేటి ఆనంద్ గుప్త తెలిపారు. కార్యక్రమంలో దేవాలయం కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలకు చెక్

**-చార్మినార్ డిఇ టి.లింగయ్య గౌడ్**

**చార్మినార్,జులై 25 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీలో ఈ నెల 28,29 తేదీలలో జరగనున్న ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండ అన్ని ఏర్పాట్లు చేశామని చార్మినార్ టిజిఎస్‌పిడిసిఎల్ డివిజనల్ ఇంజనీరు టి.లింగయ్య గౌడ్ తెలిపారు. బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా చార్మినార్ డిఇ లింగయ్య గౌడ్ పలువురు విద్యుత్ సిబ్బందితో కలిసి పాతబస్తీలో బోనాలు ఉత్సవాలు జరుగుతున్న ప్రాంతాలను పర్యటించి విద్యుత్ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా యన మాట్లాడుతూ ముందు జాగ్రత్తగా పాతబస్తీలో విద్యుత్ సరఫరాలోసమస్యలు తలెత్తకుండ ప్రత్యేకమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు.29న జరగనున్న అమ్మ వారి ఘటాల ఊరేగింపు రహదారిలో విద్యుత్ స్తంభాల నుంచి షాక్ రాకుండ ఉండేందుకు పివిపి పైపులు ఏర్పాటు చేశామని ఆయన తెలియజేశారు.బోనాల జాతర ఉత్సవాలు జరుగుతున్న దేవాలయాలు వద్ద ప్రత్యేకంగా315 కెవి సామర్థ్యం గల రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు,160 కెవి సామర్థ్యం గల రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను నెల కొల్పామని ఆయన తెలిపారు.వీటితో పాటు పాతనగరంలో బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని అదనంగా 315 కవి సామర్థ్యం గల రెండు మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు కూడ ఉంచామని ఆయన తెలియజేశారు.ఆది,సోమవారాలు రెండు రోజుల పాటు జరగనున్న బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా విద్యుత్ ఉద్యోగులు,సిబ్బందికి స్పెషల్ డ్యూటీలు వేశామని,ప్రజలకు విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలు ఉంటే ఆయా ప్రాంతాల అధికారులకు ఫిర్యాదు చేస్తే వెంటనే పరిష్కరిస్తారని డిఇ టి.లింగయ్య గౌడ్ తెలిపారు

## స్వచ్ఛందంగా మొక్కలు నాటుదాం : ప్రశాంత్ యాదవ్



గండిపేటలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ విజిత ప్రశాంత్ యాదవ్.

**నార్సింగి, జులై 25 ప్రభాతవార్త :** అందరం స్వచ్ఛందంగా మొక్కలు నాటుదాం... పర్యావరణంను కాపాడుకుందామని నార్సింగి మున్సిపల్ గండిపేట కౌన్సిలర్ వి.విజిత ప్రశాంత్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం గండిపేట గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ వన మహోత్సవం ర్యాలీ నిర్వహించి, ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కడ అడవులు అధికంగా ఉంటే అక్కడ వర్షాలు అధికంగా కురుస్తున్నాయన్నారు. వాతావరణం చల్లగా ఉంటుందని, సకాలంలో వర్షాలు కురుసి జలాశయాలు నిండి, సమృద్ధిగా పంటలు పండుతున్నాయన్నారు. పూర్వం గ్రామాలలో ప్రతీ ఇంటి ముందు, పొలాల్లో పెద్ద ఎత్తున చెట్లు ఉండేవని, నగరీకరణ పేరుతో ఆ చెట్లన్నింటిని నరికి వేసి పెద్దపెద్ద అపార్టుమెంట్లు కట్టామని పేర్కొన్నారు. నరికిన వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటడం లేదని, దీంతో వాతావరణంలో లయ తప్పి, భూతాపం పెరుగుతుందన్నారు. వర్షాలు సమయానికి రావడం లేదని, అతివృష్టి, అనావృష్టి వస్తుందన్నారు. మళ్లీ అందరం మొక్కలు నాటి వాటికి మన తల్లిదండ్రులు, పిల్లల పేర్లు పెట్టుకొని మూడేళ్ల పాటు సంరక్షిస్తే మనం బతికినన్ని రోజులు మనకు ప్రాణ వాయువును, పువ్వులు, ఫలాలను ఇస్తాయని కౌన్సిలర్ విజిత ప్రశాంత్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, మున్సిపల్ కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఓల్డ్‌సిటీ పరిధిలో వ్యక్తి అనుమానాస్పద మృతి

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** ఓల్డ్ సిటీలోని టపాచబుత్ర పోలీస్‌స్టేషన్ పరిధిలోని అనుమానాస్పద స్థితిలో ఒక వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే, నాగర్‌కర్నూల్‌కు చెందిన సమీర్ అనే వ్యక్తి లైటింగ్ కాంట్రాక్టర్ వద్ద పని ఉండడంతో నగరానికి వస్తూ ప్రమాదానికి గురయ్యాడు. ఆ సమయంలో అతడు మద్యం సేవించి ద్విచక్రవాహనం నడుపుతుండడంతో అదుపు తప్పి కింద పడగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. దాంతో ప్రాథమిక చికిత్స చేయించుకున్న అతడు నాగర్‌కర్నూల్ నుంచి హైదరాబాద్‌లోని ఓల్డ్ సిటీకి చేరుకున్నాడు. రాత్రి పడుకున్న సమీర్ ఉదయాన్నే ఎంతకీ లేవకపోవడంతో తోటి కార్మికులు కాంట్రాక్టర్‌కు సమాచారమందించగా, ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారమందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## బిజెపి అధ్యక్షుడు నడ్డాను కలిసిన బిజెపి నాయకులు



**అత్తాపూర్ జులై25,ప్రభాతవార్త :** బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు ,ఎంపి డికె అరుణ ఆధ్వర్యంలో ఢిల్లీలోని పార్లమెంట్ ప్రాంగణంలో బిజెపి అధ్యక్షుడు,కేంద్ర ఆరోగ్య మంత్రి జగత్ ప్రకాష్ నడ్డాని రాజేంద్రనగర్ బిజెపి నాయకులు బొక్క బాల్ రెడ్డి కలిశారు.ఈ సందర్భంగా నడ్డా మాట్లాడుతూ..తెలంగాణ బిజెపి నాయకులకి ప్రజలకి ఎల్లప్పుడు అండగా ఉంటుందని డికే అరుణ నాయకత్వంలో బిజెపిని మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు.కార్యకర్తలని ఎప్పుడో ఆదర్శించే పార్టీ బిజెపి అని చెప్పారు.నడ్డాను కలిసిన వారిలో ముఖ్యనాయకులు నవీన్ రెడ్డి,కిరణ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రియల్‌స్టార్ అవార్డుల ప్రదానోత్సవం

**నాంపల్లి, జులై 25 ప్రభాతవార్త :**

వివిధరంగాల్లో నిష్ణాతులైన పలువురు ప్రముఖులకు రెడ్‌హిల్స్‌లోని ఫ్యాప్సీ ఆడిటోరియంలో రియల్‌స్టార్ అవార్డుల ప్రదానోత్సవం కన్నులపండువగా జరిగింది. యనమల దెవలపర్స్ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షుడు యనమల రాజు సభాధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ సాహితీవేత్త చొక్కాపు వెంకటరమణ యనమల సంస్థ విభిన్నంగా ముందుకు సాగుతోందని, పోటీ ప్రపంచంలో కొత్తగా ఆలోచించేవారే విజయం సాధించే అవకాశాలున్నాయని అన్నారు. ప్రత్యేక అతిథి ప్రముఖ మోటివేషన్ స్పీకర్ ఎల్.వేణుగోపాల్ జీవితంలో పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమేనని, ఏపనిలోనైనా సమయం వృధాచేయకుండా కష్టపడితే సత్‌ఫలితం మనసొంతమవుతుందని స్పష్టం చేశారు. మరో మోటివేషన్ స్పీకర్ సింగిరెడ్డి నిరంజన్ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసమే పెట్టుబడిగా ముందుకుసాగితే సక్సెస్ ఖాయమని, సమాలోచనలతో సాగాలని సూచించారు. యనమల రాజా అధ్యక్షోపన్యాసంలో తమ సంస్థ ద్వారా వివిధరంగాల్లో ప్రముఖులను ప్రోత్సహించడమే ధ్యేయంగా అవార్డులను అందజేస్తున్నామని తెలుపుతూ అతిథులతో కలిసి నిష్ణాతులను ఘనంగా సన్మానించి పురస్కారాలు ప్రదానం చేసి వారిని ఎంతగానో అభినందించారు. ఈ కార్యక్రమంలో యనమల సిరి, వాణిశ్రీ, గాయత్రి, సంధ్య, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# అపరిచిత లింక్ ద్వారా ఫోన్ హ్యాక్

**-మార్ఫింగ్ ఫొటోలు చూపించి బ్లాక్ మెయిల్**

హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త: ఇన్‌స్టాగ్రామ్‌లో ఉద్యోగ అవకాశం పేరుతో నకిలీ లింక్‌తో కూడిన పోస్టును పెట్టిన సైబర్ కేటుగాళ్ళు, ఒక గృహిణి నుంచి రూ.3లక్షలు కాజేసిన వైనం తాజాగా వెలుగు చూసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఉన్న ఉద్యోగ ఖాళీల పేరుతో ఉన్న అపరిచిత లింక్‌ను ఓపెన్ చేసిన బాధితురాలికి తొలుత ఒక ఓటీపీ వచ్చింది. దానిని ఆ లింక్‌లో నమోదు చేయడంతో సైబర్ నేరస్థులు ఆమె ప్రమేయం లేకుండా ఫోన్ హ్యాక్ చేశారు. అది జరిగిన కొద్ది రోజులకు సదరు వ్యక్తి ఆమె నగ్న ఫొటోలు పంపించి బాధితురాలిని డబ్బులివ్వమని, లేదంటే ఆ ఫొటోలను ఆమె కాంటాక్ట్ లిస్టులో ఉన్న అందరికీ పంపిస్తానని, ఫొటోల కింద ఆమె నెంబర్ వేసి కాల్‌గర్ల్‌గా ప్రచారం చేస్తానని బెదిరింపులకు పాల్పడ్డాడు. దాంతో భయపడిన ఆమె పలు దఫాలుగా నిందితుడు చెప్పిన ఖాతాకు డబ్బులు పంపించింది. వాట్సాప్ నుంచి ఆ ఫొటోలు డిలీట్ చేయాలంటే మరిన్ని డబ్బులివ్వమని తనని బెదిరించడంతో, బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించగా, ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాధితురాలి పేరుతో వచ్చే అసత్య ఫొటోలను నమ్మవద్దని, తన పేరుతో ఎవరైనా డబ్బులడిగితే పంంవద్దనీ ఆమె కుటుంబీకులకూ, సన్నిహితులకూ ప్రత్యేక సందేశం పంపేలా జాగ్రత్తలు సూచించారు. నకిలీ ఉద్యోగ ప్రకటనలు నమ్మవద్దనీ., నౌకరీ, షైన్ వంటి అధికారిక వెబ్‌సైట్లనుంచి పలు సందర్భాలలో సమాచారాన్ని తీసుకుని రిక్రూట్‌మెంట్ మోసాలు జరిగే ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగ అవకాశాల కోసం ప్రజలు సామాజిక మాధ్య మాల్లో వెతకద్దని, సాధ్యమైనంత వరకూ అవి నకిలీవని సైబర్ పోలీసులు పేర్కొన్నారు.

# అతివేగంతో విద్యుత్ స్తంభానికి ఢీ

**-ఇద్దరు యువకుల మృతి ..చికిత్స పొందుతున్న మరో ఇద్దరు**

**ఎల్.బి.నగర్, జులై 25 ప్రభాతవార్త:** అతివేగంతో కారు నడిపి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టారు. ఈ సంఘటనలో ఇద్దరు యువకులు మృతిచెందగా మరో ఇద్దరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటన సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రాయన్‌గుట్ట రాజ్‌నగర్‌కు చెందిన ఎండి.అద్నాన్(20) తన స్నేహితులు సయ్యద్ సోఫియాన్ (20), ఎండి.యాసిర్(20), అబ్దుల్ మావియా (19) నలుగురు యువకులు 24వ తేదీ రాత్రి 12 గంటల సమయంలో ఇన్నోవా వాహనంలో ఏపీ 09 బిఈ 0089 బయటకు వెళ్లారు. కాగా అబ్దుల్ మావియా అతివేగంతో నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ కర్మాన్‌ఘాట్ నుండి ఐఎస్‌సదన్ చౌరస్తాకు వెళుతుండగా అదుపుతప్పిన వాహనం విద్యుత్ స్తంభానికి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వారికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలిసిన వెంటనే వారిని ఓనస్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. గాయాలతో ఉన్న యువకులను పరిశీలించిన వైద్యుడు అందులో ఎండి.అద్నాన్, సయ్యద్ సుఫియాన్ మృతి చెందినట్లు నిర్ధారించాడు. కాగా ఎండి.యాసిర్, అబ్దుల్ మావియా గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు. మహమ్మద్ అద్నాన్ బావ అబ్దుల్ అమీర్‌ఖాన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## కుత్బుల్లాపూర్‌లో పనుల్లో చిత్తశుద్ది లేదు : ఆకుల సతీష్

**పేట్ బషీరాబాద్, జులై 25, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్‌లో పరిధిలో ఎస్టీపీలు, ఎస్ఎన్‌డిపి పనుల్లో చిత్తశుద్ధిలేదని ఆకుల సతీష్ ఆరోపించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ పరిధిలోని ఫాక్స్ సాగర్, వెన్నెలగడ్డ, గాయత్రి నగర్, పరికిచెరువు, శివానగర్, అంబీర్ చెరువు నందు ఎస్‌టిపిల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసి పనులు పూర్తి చేయలేదన్నారు. కుత్బుల్లాపూర్ జిహెచ్‌ఎంసి పరిధిలో ఆరు ఎస్‌టిపి పనులకు రూ.348 కోట్లతో, ఫాక్స్ సాగర్ నాలుగు నాళాలపై ఎస్ఎన్‌డిపి పనులకు రూ.95 కోట్లతో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీమంత్రి కెటిఆర్, స్థానిక ఎమ్మెల్యే వివేకానందలు ఆర్భాటంగా శంకుస్థాపన చేసారని, శంకుస్థాపన చేసి రెండు సంవత్సరాలు గడిచిపోయిందన్నారు. గత ప్రభుత్వానికి పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం, చిత్తశుద్ధి లేకపోవడం స్పస్టంగా కనిపిస్తుందన్నారు. పనుల నిర్లాక్ష్యానికి కారకులైన అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకుని మిగిలిన పనులను తక్షణమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కుత్బుల్లాపూర్ పరిధిలో మిగిలిన నాలుగు ఎస్‌టిపిలో లింగం చెరువు నుంచి పరిగి చెరువు వరకు నూతన ఎస్ఎన్‌డిపి పనులకు నిధుల కేటాయింపుపై ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికులకు బడ్జెట్ కేటాయింపు పెంచాలి

**-తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం**

**చిక్కడపల్లి, జులై 25 ప్రభాతవార్త:** కల్లుగీత కార్మికులకు బడ్జెట్ కేటాయింపులు పెంచాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గీత కార్మికుల సంక్షేమానికి కేవలం రూ.68కోట్లు, నీరాకు రూ.25కోట్లు మాత్రమే కేటాయించారని, సిఎం రేవంత్‌రెడ్డి ఇటీవల జరిగిన కాటమయ్య రక్షణకవచం ఆవిష్కరణ సభలో గీత కార్మికులందరికి ఉచితంగా సేఫ్టీ మోకులిస్తామని, 2.50లక్షల మంది సభ్యత్వం కలిగి ఉన్న వారిలో లక్ష మందికి ఇచ్చినా రూ.90కోట్లు అవసరమవుతాయని, నెక్లెస్ రోడ్‌లో ఉన్న నీరాకేఫ్‌కు అనుబంధంగా జిల్లాలలో ఏర్పాటు చేసిన మిషనరీకి, దీనిని అన్ని జిల్లాలకు విస్తరించడానికి కనీసం రూ.100కోట్లు అవసరమవుతాయని, రుణాలు తదితర సంక్షేమం కోసం తగిన బడ్జెట్ కేటాయించాలని, ఇందుకుగాను ప్రభుత్వం పునరాలోచించి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని, చెట్ల పెంపకానికి భూమి, కల్లుకు మార్కెట్, నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలకు రూ.ఐదువేల కోట్లు కేటాయించాలని, గత అనేక సంవత్సరాలుగా కల్లుగీత సంఘం, గౌడ సంఘాలు విజ్ఞప్తిచేస్తూనే ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి కనీసం రూ.500 కోట్లు కేటాయిస్తుందని ఎదురుచూపులు చూశామని, కాని నిరాశే మిగిలిందన్నారు.

## వివేక్‌వర్ధిని సంగీత మహావిద్యాలయంలో సంగీతం, తబల, సితార్ శిక్షణ తరగతులు



వివరాలు వెల్లడిస్తున్న వివేక్‌వర్ధిని సంగీత మహావిద్యాలయం ప్రతినిధులు

**హైదరాబాద్ జులై 25 ప్రభాతవార్త:**

నల్లకుంట వివేక్‌వర్ధిని సంగీత మహావిద్యాలయంలో గురుపౌర్ణమి సందర్భంగా విద్యార్థులు, గురువులు కలిసి కచేరీ, సితార్, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు సదాశివ్ సాప్రీకర్ ప్రారంభించి ప్రసంగించారు. మహావిద్యాలయంలో ఒకే గొడుగు కింద సంగీతంలో శిక్షణ ఇవ్వడంతో పాటు సర్టిఫికేట్‌తో కూడిన పెయింటింగ్ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తూ ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. చైర్మన్ ప్రకాశ్ తుల్జాపుర్కర్ మాట్లాడుతూ సంగీతంలో విద్యార్థుల్లో ఉన్న ప్రతిను వెలికితీయడంతో పాటు జాతీయ స్థాయిలో నిర్వహించే అఖిలభారతీయ గంధర్వ మహావిద్యాలయం సౌజన్యంతో పరీక్షలు నిర్వహించి బిఎ, ఎంఎ సమానమైన సర్టిఫికేట్లు అందజేస్తున్నామన్నారు. సర్టిఫికేట్ పొందిన విద్యార్థులు మ్యూజిక్ కళాశాల, అకాడమిలతో పాటు స్వయం ఉపాధిగా శిక్షణ తరగతులను నిర్వహించుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ సువర్ణ నైక్ మాట్లాడుతూ ఈ సంవత్సరం మహావిద్యాలయంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అండ్ డిజైన్ కోర్సును ప్రవేశపెడుతున్నట్లు వివరించారు. నాటా (నేషనల్ ఆప్టిట్యూట్ బెస్ట్ ఫర్ ఆర్కిటెక్చర్), బిఎఫ్ఎలలో ఇంటర్‌పూర్తి చేసిన విద్యార్థులకు ఎంట్రాన్స్‌కోచింగ్‌లో చేరవచ్చున్నారు. ప్రత్యేకంగా లాంగ్‌టర్మ్ కోచింగ్‌లుంటాన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శి రవీంధ్ర హిప్పల్ గాంకర్ తదితరులు పాల్గొన్నారు. ఇతర వివరాలకు 8332976931 ద్వారా పొందవచ్చున్నారు.

## జవ్వాది అనిల్‌కుమార్‌కు వీర తెలంగాణ అవార్డు



అనిల్‌కుమార్‌ను సత్కరిస్తున్న శ్రీవాత్సవ ,అభిషేక్ ముజేందర్, వంశీధర్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్,జులై 25,ప్రభాతవార్త:**

భీమావినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం అభినందనీయమని ఎస్‌బిఐ లైఫ్ జోనల్ డైరెక్టర్ శ్రీవాత్సవ అన్నారు. గురువారం బంజారాహిల్స్‌లోని ఓహోటల్‌లో ఉత్తమ సేవలతో పాటు ప్రతిభ కనబర్చిన ఎస్‌బిఐ అడ్వయిజర్లుకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి శ్రీవాత్సవ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వినియోగదారుల స్థితిగతులకు తగినట్లుగా అడ్వయిజర్లు వారికి సరిపోయే విధంగా భీమా కల్పించడంతోపాటు ఏదైనా అనుకోని సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. ఈసందర్భంగా తెలంగాణ టాపర్‌గా నిలిచిన సీనియర్ అడ్వయిజర్ జవ్వాది అనిల్‌కుమార్‌ను వీర తెలంగాణ అవార్డుతో సత్కరించారు. ఈసంరద్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఈఅవార్డు తనపై మరింత బాధ్యత పెంచిందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌బిఐ తెలంగాణ రీజినల్ డైరెక్టర్ అభిషేక్ ముజేందర్, రీజినల్ మేనేజర్ వంశీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాగ్‌లింగంపల్లిలో పూజకు వినియోగించుకునే వెండి సామాగ్రి చోరీ

**-ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన చిక్కడపల్లి పోలీసులు**




వివరాలు వెల్లడిస్తున్న చిక్కడపల్లి ఏసీపీ ఎల్.రమేష్ కుమార్, సిఐ ఏరుకొండ సీతయ్య

**చిక్కడపల్లి, జులై 25 ప్రభాతవార్త:** నిత్య పూజకు వినియోగించుకుని వెండి సామాగ్రి చోరీకి గురైన కేసులో ఇద్దరు నిందితులను చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. చిక్కడపల్లి పోలీసుసబ్ డివిజన్ ఏసీపీ ఎల్.రమేశ్‌కుమార్, స్థానిక ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి బాగ్‌లింగంపల్లి హౌజింగ్ బోర్డు ఎంఐజి క్వార్టర్స్ ప్రాంతనివాసి ప్రతాప్ ఓంకారేశ్వర్ దీక్షిత్ ఈ నెల 21న తన ప్రతినిత్యం దేవుడి పూజా సామాగ్రి అయిన వెండి కంచం, వెండి అభిషేక పాత్ర, వెండి కప్స్, కంచు ప్లేట్, వెండి గిన్నెలు(5),ఇత్తడి హారతి, ఇత్తడి ప్లేట్‌లను శుభ్రం చేసి అక్కడే ఉంచారు. మరుసటి రోజు సాయంత్ర పూజచేయడానికి తాను వెండి సామాగ్రి పెట్టిన ప్రదేశానికి వచ్చిచూసేసరికి పూజా సామాగ్రి కనిపించలేదు. వెంటనే ఈ విషయంపై కుటుంబ సభ్యులను, చుట్టుపక్కల వారిని ఆరాతీసినా ప్రయోజనం లేకపోవడంతో విషయాన్ని చిక్కడపల్లి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీతయ్య ఆధ్వర్యంలో ఎస్ఐ శశిపాల్‌రెడ్డి, క్రైం సిబ్బంది దర్యాప్తు ముమ్మరంచేయడంతో పాటు సిసి ఫుటేజీల ఆధారంగా నిందితులు సంజయ్‌నగర్‌ప్రాంతానికి చెందిన ఇద్దరు అక్కాచెల్లెలు బి.ఉమ(45), బి.స్వప్నలు పోలీసులు అనుమానం వ్యక్తంచేసి విచారించగా చేసిన దొంగతనాన్ని అంగీకరించడంతో వారిరువురిని అరెస్టుచేసి నాంపల్లి తొమ్మిదవ అదనపు ముఖ్యమెట్రోపాలిటన్‌మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చారు. నిందితుల వద్ద నుంచి రూ.95వేల విలువ చేసే వెండి వస్తూవులను స్వాధీనం చేసుకున్నారు. తక్కువ సమయంలో ఎంతో చాకచక్యంగా కేసును చేధించిన చిక్కడపల్లి సిఐ సీతయ్య, ఎస్ఐ శశిపాల్‌రెడ్డి, క్రైం సిబ్బందిని చిక్కడపల్లి ఏసీపీ ఎల్.రమేశ్‌కుమార్ అభినందించారు.

## బోనాల జాతరకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**నిజాంపేట్, జూలై 25, ప్రభాతవార్త**

నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, శ్రీశ్రీశ్రీ నల్ల పోచ్మన తల్లి యూత్ సభ్యులు గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే వివేకానందను అలాగే ఎమ్మెల్సీ కార్యాలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. నిజాంపేట్‌లో ఆదివారం రోజున జరిగే బోనాల ఉత్సవాలకు, సోమవారం రోజున రాజీవ్ గృహ కల్పలో జరిగే తొట్టెల వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేయాలని కోరుతూ.. ఆహ్వాన పత్రాన్ని అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దశరథ్, ప్రవీణ్, చరణ్, ఉమా శంకర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులకు ఆర్టీసీ బస్సులో రాయితీ కల్పించాలని ఎమ్మెల్యే వివేకానంద్‌కు వినతి



ఎమ్మెల్యే వివేకానందకు వినతిపత్రం అందజేస్తున్న సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

**నిజాంపేట్, జూలై 25, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానందను కలిసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సులలో వయోవృద్ధులకు టికెట్‌పై రాయితీ కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలలో వయోవృద్ధులకు ఆర్టీసీ బస్సుల్లో కల్పిస్తున్న రాయితీ మాదిరిగానే తెలంగాణలో రాయితీ అమలయ్యేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లేశం, కోశాధికారి మురళిగౌడ్, ఉపాధ్యక్షులు లింగంగౌడ్, సభ్యులు నాగేష్, వీరారెడ్డి, శివశంకర్ పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో ఘనంగా బోనాల వేడుకలు..



పూజల్లో పాల్గొన్న రాజేశ్వరరావు దంపతులు

**కెపిహెచ్‌బి కాలనీ, జూలై 25, ప్రభాతవార్త**

జగజ్జనని జగన్మాత ఎల్లలోకాలనేలుతున్న ఆదిపరాశక్తి ఆషాడమాసం బోనాల పండుగ సందర్భంగా కూకట్‌పల్లిలోని గ్రామదేవత ఏడు గుడిల శ్రీ పోచమ్మ తల్లి ఆలయం నందు నిర్వహిస్తున్న బోనాల ఉత్సవాలలో సతీసమేతంగా కుటుంబ సభ్యులతో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని అమ్మవారికి ఒడిబియ్యం, బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వడ్డేపల్లి రాజేశ్వరరావుక దంపతులను ఆశీర్వదించి, ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి చల్లని ఆశీర్వాదంతో ప్రతి ఏటా కుటుంబ సమేతంగా బోనం సమర్పించడం జరుగుతుందన్నారు. దేశ ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో ఆనందంగా ఆరోగ్యకరంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించడం జరిగిందని తెలియజేశారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయి చూపడం సరైంది కాదు : యాదగిరి



సికింద్రాబాద్ క్లాక్‌టవర్ వద్ద నిరసన తెలుపుతున్న తెలంగాణ ఉద్యమ కారులు ఎస్.యాదగిరి తదితరులు

**కంటోన్మెంట్, జూలై 25 ప్రభాతవార్త:** పార్లమెంట్ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపడం సరైంది కాదని తెలంగాణ ఉద్యమ కారుల సమితి చైర్మన్, అడ్డగుట్ట వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.యాదగిరి తెలిపారు. పార్లమెంట్ బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు కేటాయించడంలో మొండి చేయి చూపినందుకు నిరసనగా గురువారం సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రుల తక్షణమే రాజీనామా చేయాలని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారులు ప్రఫుల్ రామ్‌రెడ్డి, కేసి.ఎస్.ప్రసాద్, చంద్రుడు, కొండ స్వామి, యాదగిరి, దయానంద్, జగన్, స్వరూప రాణి, సునీత, అరుణ, బాబు పాల్గొన్నారు.

## ప్రజలకు అసౌకర్యం అధికారులు చర్యలు తీసుకోవాలి : లింగాని ప్రసన్న



అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అడ్డగుట్ట కార్పోరేటర్ లింగాని ప్రసన్న తదితరులు

**అడ్డగుట్ట, జూలై 25 ప్రభాతవార్త:** బోనాల ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అ సౌకర్యం కలుగకుండా అలయాల పరిసర ప్రాంతాలు వివిధ శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. గురువారం తుకారాంగేట్‌లోని వార్డు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆలయాల మరమ్మత్తులు, లైటింగ్, మంచినీరు వంటి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డిప్యూటీ కమిషనర్ సుభాష్‌రావ్, బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, అధికారులు వేణు, రజనీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

**15 సంవత్సరాలలోపు పిల్లలందరు జేఈ వ్యాక్సిన్ వేసుకోవాలి**

దోమల ద్వారా వచ్చే వైరస్‌తో చిన్న పిల్లలు రోగాల బారిన పడకుండా జేఈ వ్యాక్సిన్ వేసుకోవాలని అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. గురువారం అడ్డగుట్ట ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన జేఈ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వీరు, బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పార్కింగ్ వద్ద వ్యక్తి హత్య

**కంటోన్మెంట్, జూలై 25 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పార్కింగ్ వద్ద ఇద్దరు వ్యక్తుల గొడవలో ముత్తు స్వామి అనే వ్యక్తి హత్యకు గురైయ్యాడు. గోపాలపురం పోలీస్‌ల కథనం ప్రకారం ముత్తు స్వామి 35, అనే వ్యక్తి గత కొన్నిరోజుల నుంచి రైల్వే పార్కింగ్‌లో పని చేస్తున్నాడు. గురువారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తి పార్కింగ్ వద్దకు వచ్చి ముత్తు స్వామితో గొడవపడి బండ రాయితో తలపై కొట్టడంతో తీవ్ర గాయాలపాలై మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. హత్య చేసిన వ్యక్తి కోసం పోలీస్‌లు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ కేసును గోపాలపురం పోలీస్‌లు దర్యాప్తు చేస్తున్నారు.

## వర్గీకరణ కోసం ఆగస్టు 9న ఢిల్లీలో 'మాదిగల మహా ధర్నా'



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మేడి పాపయ్యమాదిగ

**సైఫాబాద్, జులై 25 ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం చలో ఢిల్లీ పేరిట ఆగస్టు 9న జంతర్ మంతర్ ఎదుట 'మాదిగల మహా ధర్నా' ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) తెలిపింది. ఈ మహా ధర్నాలో పాల్గొనాలని తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎంపిలు, ఎమ్మెల్యేలతోపాటు అన్ని రాజకీయ పార్టీల నేతలను, సిఎం రేవంత్‌రెడ్డి, మాజీ సిఎం కెసిఆర్‌ను ఆహ్వానిస్తున్నామని సమితి సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్యమాదిగ చెప్పారు. ఈ మేరకు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ మహా ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ ధర్నాలో పాల్గొనాలని ఆగస్టు 1, 2 తేదీలలో ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు ఎంపిలు, ఎమ్మెల్యేల నివాసాలకు వెళ్ళి ఆహ్వానాలు అందజేస్తారని తెలిపారు. బిజెపి అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని గతంలో ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, బండారు దత్తాత్రేయ తదితరులు హామీ ఇచ్చి విస్మరించారని, గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మోదీ మాదిగల సభకు వచ్చి వర్గీకరణ చేస్తామని ప్రకటించి కమిషన్ పేరిట కాలయాపన చేశారని ఆయన ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వర్గీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం మూడు కమిషన్‌లు వేసి కాలయాపన చేశాయని ఆయన ధ్వజమెత్తారు. వర్గీకరణ జరగకపోవడంతో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 80 శాతం మంది మాదిగలు, మాదిగ ఉప కులాలు తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మోదీ పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి అమోదించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు గెల్వయ్య, యాదగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ఒబిసి మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా వీరమల్లు కేశవరావు**

**కెపిహెచ్‌బి కాలనీ, జూలై 25, ప్రభాతవార్త**

ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శిగ వీరమల్లు కేశవరావు నియమితులయ్యారు. బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా సీనియర్ నాయకులు వీరమల్లు కేశవరావు నియమితులైన సందర్భంగా గురువారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని కేశవరావు మర్యాదపూర్వకంగా కలిశారు. తదనంతరం వారు మాట్లాడుతూ ఓబీసీల అభ్యున్నతికి పాటుపడుతూ పార్టీ యొక్క పటిష్టతకు కృషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని రాజేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షులు దానబోయిన నర్సింగరావు, దుర్గా ప్రసాద్‌రావు, శంకర్‌రెడ్డి, ఫనికుమార్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాలు : సత్యం శ్రీరంగం



అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న సత్యం శ్రీరంగం

**కెపిహెచ్‌బి కాలనీ, జూలై 25, ప్రభాతవార్త**

అమ్మవారి దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. అషాడమాసం బోనాల ఉత్సవాల సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్‌లోని పలు ఆలయాలను సందర్శించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయ పండుగల్లో ఒక్కటైన బోనాల పండుగను రాష్ట్రంలో వర్షాలు కురిసి, తెలంగాణ అంత పాడి పంటలతో కళకళలాడాలని, రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అమ్మవారిని వేడుకున్నట్లు, అమ్మవార్ల కృపాకటాక్షంతో ప్రజలంతా సంతోషంతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా బోనాలు నిర్వహించాం



గౌండ్ల మంతంలో అమ్మవారికి బోనాలు పోతురాజుతో నిర్వాహకులు

**జియాగూడ, జూలై 25ప్రభాతవార్త:** ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా వైభవంగా బోనాల వేడుకలను నిర్వహించామని పూలకోన గీతాపారిశ్రామిక సహకారా సంఘం అధ్యక్షులు కొత్తనవీన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి నిర్మలనీలకంఠంగౌడ్‌లు తెలిపారు. ఈ మేరకు బుధవారం పురానాపుల్‌లోని సహకార సంఘంలో గల మాతేశ్వరికిప్రత్యేక అలంకరణ, పూజలు, తొట్టెల, బోనాలు, పోతురాజుల విన్యాసాలతో సమర్పించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు బుర్రా బాస్కర్‌గౌడ్, దంద్రశేర్ గౌడ్, కె.శ్రీనివాస్‌గౌడ్, పంజాల అశోక్‌గౌడ్, ఎం.శివాగౌడ్, జి.రాజు, మనుజెందర్‌గౌడ్, ఎ.శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

**అఖిల భారత యాదవ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడిగా శ్రీనివాస్ యాదవ్**

**అఫ్జల్‌గంజ్, జూలై 25ప్రభాతవార్త:**

అఖిల భారత యాదవ్ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా గడ్డం శ్రీనివాస్‌యాదవ్ నియమించారు. అఖిల భారత యాదవ్ మహాసభ అధ్యక్షులు కె.సెల్వం యాదవ్, ఉత్తర్‌ప్రదేశ్ పార్ల మెంట్‌సభ్యులు అఖిలేష్ యాదవ్, బల్వంత్‌సింగ్‌చౌదరి యాదవ్, సి.శేఖర్‌యాదవ్, జగదీష్‌యాదవ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అఖిలభారత యాదవ్ మహాసభ యాదవుల ఐక్యత కోసం కృషి చేస్తానన్నారు.

## ఆర్థిక సమస్యలతో ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**ఉప్పల్, జూలై 25 ప్రభాతవార్త :** అర్థిక సమస్యలతో ఒక వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉప్పల్ పోలీస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ కావేరినగర్‌లో నివసించే తన్నీరు శ్రీనివాస్ (37) టైల్స్ పనిచేసి జీవనం సాగిస్తున్నాడు. అయితే అతనికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కాగా గత కొద్ది రోజులుగా కుటుంబ సమస్యలతోపాటు, అర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడని పోలీసులు తెలిపారు. గురువారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి ఉ ప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బోనాల ఉత్సవాల ఊరేగింపు



లాల్‌బజార్ బోనాల రంగానికి పచ్చికుండను తెస్తున్న ఆలయ అధ్యక్షుడు మురళీ ముదిరాజ్, ఈఓ సత్య చంద్రారెడ్డి తదితరులు

**కంటోన్మెంట్, జూలై 25 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ 7వ వార్డు లాల్ బజార్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ మహంకాలి దేవాలయంలో బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం భవిష్యవాణి రంగం చెప్పేందుకు పచ్చికుండను బారీ ఊరేగింపుతో ఆలయానికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.సత్య చంద్రారెడ్డి, అధ్యక్షులు మర్కంటి మురళీధర్‌లతో పాటు ఆలయ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విజనరీ లీడర్ అవార్డు అందుకున్న జివికెఆర్ నెట్ వర్క్ ఎండి గోనె వంశీకృష్ణ



పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి విష్ణో చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న గోనె వంశికృష్ణ

**హైదరాబాద్, జులై 25 ప్రభాతవార్త:** వ్యాపార రంగంలో విశిష్ట సేవందించిన జీవికెఆర్ నెట్‌వర్క్ ఎండి గోనె వంశికృష్ణకు రాజస్థాన్ ప్రభుత్వం విజినరీ లీడర్ ఆవార్డు అందజేసింది. ఈ మేరకు జైపూర్ రాడిసన్ సెంటర్‌లో జరిగిన బిజినెస్ ర్యాంకర్స్ ఈవెంట్‌లో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి (ఎంఎస్ఎంఈ) విష్ణో చేతుల మీదుగా గోనె వంశికృష్ణ విజినరీ లీడర్ ఆవార్డును అందుకున్నారు.

## అక్రమ నల్లా కనెక్షన్లను తొలగించాలి -బిజెపి నేత కుమార్ యాదవ్



వాటర్ వర్క్స్ డిజీఎం నాగ ప్రియణినికి వినతిపత్రం ఇస్తున్న బిజెపి శ్రేణులు

**మూసాపేట్, జూలై 25, ప్రభాతవార్త**

ఆల్విన్‌కాలనీ డివిజన్ పిజెఆర్ నగర్ కాలనీలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అధ్యక్షులు కమలాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు కేశవరావు, బిజెపి నాయకులతో కలిసి బస్తి పర్యటన చేసి స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రజలతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం స్థానికులతో కలిసి అక్రమ మంచినీటి కనెక్షన్లను తొలగించాలని వాటర్ వర్క్స్ డిజీఎం నాగ ప్రియణిని కలిసి గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎల్లమ్మబండ, పీజెఆర్ నగర్, ఎన్టీఆర్ నగర్, దత్తాత్రేయ కాలనీ తదితర కాలనీలలో కాసులకు కక్కుర్తిపడి వాటర్‌వర్క్స్ సిబ్బంది అదనపు అక్రమ మంచినీటి కనెక్షన్లను ఇవ్వడం వలన అందరికీ సరిపడా నీళ్ల రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. వెంటనే అక్రమ కనెక్షనన్లను తొలగించి సమృద్ధిగా నీళ్లను అందించాలని వారు కోరారు. వాటర్ వర్క్స్ డిజీఎం నాగ ప్రియణి సానుకూలంగా స్పందించారని తెలిపారు. భవిష్యత్తులో మళ్లీ పునరావృతం కాకుండా సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజు, శ్రీనివాస్, రఘు, శివాజీ, కవిత, అనిత, సురేష్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## అద్భుతంగా సాగిన సినీ సంగీత విభావరి



అభినవ్‌కు 'అభినవ కిశోరం' బిరుదును ప్రదానం చేసిన దృశ్యం

**చిక్కడపల్లి, జూలై 25 ప్రభాతవార్త:**

శ్రీ శ్యామా గాయత్రి సాంస్కృతిక సంస్థ అధినేత్రి, ప్రముఖ గాయనీ చిల్లా శివపార్వతి ఆధ్వర్యంలో గురువారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో 'అభినవ కిశోరం' బిరుదును అభినవ్‌కు అందించడంతో పాటు ప్రముఖ తెలుగు హిందీ సినీగీతా సమాహారం 'ఎక్కడ ఎక్కడ ఉందో తారక' పేరుతో కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా సామాజికవేత్త ఎల్‌పి.రావు హాజరై ఈ పురస్కారాన్ని అందించి గౌరవించారు. అంతర్జాయ గాయకరత్న చింతలపూడి త్రినాథరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో గౌరవ అతిథులుగా కళాసేవక్ పురస్కారగ్రహీత వెంకటరావు, సంఘసేవకులు వినోద్ గౌడ్, ఆత్మీయ అతిథిగా నంది అవార్డుగ్రహీత తాతపూడి శ్రీనివాస్‌శాస్త్రి పాల్గొనగా చిల్లా శివపార్వతి స్వరసారథ్యంలో గాయనీమణులు మల్లెల వసుంధర, జ్ఞానవల్లి, కళ్యాణ్ కోటం రాజు, ఎం.పాండురంగప్రసాద్, మహేష్, అభిరామ్, వాణిమాల, రాజ్యలక్ష్మి, చేపూరి లక్ష్మి, మేఘన, ప్రణీత, స్నేహిత, శ్రేయ, పూజిత, రఘునాథ్, హర్షిణి, శ్రద్ధ, నిరీక్ష, అద్వైత తదితరులు అద్భుతంగా గానం చేశారు.

## మీడియా ప్రతినిధులపై పోలీసుల వీరంగం..

**పంజగుట్ట, జూలై 25 (ప్రభాతవవార్త):**

మీడియా ప్రతినిధులపై ఓ కానిస్టేబుల్ వీరంగం సష్టించిన ఘటన జూబ్లీహిల్స్‌లో జరిగింది. వివరాల ప్రకారం గురువారం ఉదయం మీడియా ప్రతినిధులు ఓ కార్యక్రమం కవర్ చేయడానికి వెళ్లారు. అందులో ఒకరు రోడ్డు పక్కన బైక్ పార్క్ చేయడంజరిగింది. అంతలోనే అక్కడకు వచ్చిన కానిస్టేబుల్స్ బండి తీయాలని దుర్భాషలాడుతూ చెప్పారు. బండి తీస్తున్నామని చెప్పినా వినకుండా పెద్దగా కేకలు వేయడంతో మీడియా ప్రతినిధులు మొత్తం అక్కడకు వెళ్ళి ఎందుకు అరుస్తున్నారని అడగడంతో మళ్ళీరెచ్చిపోయి మాట్లాడారు, మీడియా ప్రతినిధులు కూడా దుర్భాషలాడడంపై నిలదీయడంతో పాటు మీ దురుసు ప్రవర్తన పట్ల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పడంతో మరో కానిస్టేబుల్ అతనిని సముదాయించి అక్కడనుండి తీసుకెళ్ళారు. ప్రధాన రహదారి కావడంతో జనసంచారం ఎక్కువగా అక్కడకు చేరి పోలీసుల తీరుపట్ల విచారం వ్యక్తం చేశారు.

## బండ్లగూడను వేగంగా అభివృద్ధి చేస్తున్నాం: ప్రకాశ్‌గౌడ్

**నార్సింగి, జూలై 25 ప్రభాతవార్త :**

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌ను వేగంగా అభివృద్ధి చేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం రూ.5,57కోట్ల నిధులతో కార్పోషన్ పరిధిలోని 1,10,11,14,16,19 డివిజన్ల పరిధుల్లో సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజి, కమ్యూనిటీహాళ్లు, ఎర్రకుంట సుందరీకరణ పనులను కార్పోరేటర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండ్లగూడ కార్పోరేషన్ అభివృద్ధికి అంకిత భావంతో పని చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో అండగా ఉండి, ఆశీర్వదించిన ప్రజల ఇబ్బందులను దూరం చేసేందుకు అహర్నిషలు కష్టపడుతున్నామన్నారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ, వారి సమస్యలు తెలుసుకొని, అవసరమైన నిధులు మంజూరు చేయించి పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల ఇబ్బందులను దూరం చేసే నాయకుడికే ప్రజలు పట్టం కడతారని స్పష్టం చేశారు. విలువలతో కూడిన రాజకీయం చేయడం వల్లనే రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు వరుసగా నాలుగో సారి నన్ను ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని తెలిపారు. పదవులు శాశ్వతం కాదని, ఉన్నన్ని రోజులు ప్రజలిచ్చిన అధికారంతో ప్రజలకు మేలు చేయడం కోసమే పని చేస్తానని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ శరత్‌చంద్ర, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, సీనియర్ నాయకులు నవాబ్ ముంతాజ్, పి.కృషారెడ్డి, గోపాల్ ముదిరాజ్, సురేష్‌గౌడ్, యం.రత్నం, పాపయ్యయాదవ్, శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, ఎ.నరేష్ కుమార్, సుమన్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.

## గోలి అంజన్న రాసిన హాస్యనవల ఆవిష్కరణ

**చిక్కడపల్లి, జూలై 25 ప్రభాతవార్త:** అమెరికాలోని తెలుగు అమ్మాయి గోలి అంజన మెదడు పనితీరుపై హాస్యభరితంగా నవల రాయడం అభినందనీయమని త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అన్నారు. గురువారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని గుండవరపు హన్మంతరావు కళావేదికలో పదిహేడేళ్ళ వయస్సున్న గోలి అంజన రాసిన 'బ్రెయిన్ వెంచర్స్' అనే పుస్తకాన్ని హాస్య బ్రహ్మ శంకరనారాయణతో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు. ఆది అంజన రాసిన రెండవ పుస్తకమని, మొదటి పుస్తక కూడా ఇదే త్యాగరాయ గానసభలోనే ఆవిష్కరించడం జరిగిందన్నారు. చిన్నవయస్సులోనే మంచి రచయిత్రిగా పేరును సంపాదించడం విశేషమని విశిష్ట అతిథిగా హాజరై శంకర నారాయణ అన్నారు. మెదడుపై రకరకాల జోకులున్నాయని, ఏకంగా ఒక హాస్య నవల రాయడం సంతోషంగా ఉందన్నారు. అన్ని రచనల్లోకి హాస్యరచనలు చేయడం చాలా కష్టమని, ఇలా అనితర సాధ్యమైన రచనను సుసాధ్యం చేశారన్నారు. మెదడు పనితీరుపై నలుగురు పిల్లల చుట్టూ తిరిగిన ఈ నవల నవ్వులు పండిస్తుందన్నారు. గోలీ అంజన గొప్ప ప్రావీణ్యం సంపాదంచారని పాటల రచయిత రాయారావు విశ్వేశ్వరరావు అన్నారు. గోలి అంజనకు ఉజ్వల భివిష్యత్తు ఉంటుందని ఆత్మీయ అతిథిగా హాజరైన గాయకుడు వడ్లకొండ వెంకటరావు ఆకాంక్షించారు. త్యాగరాయ గానసభలో అమెరికా తెలుగు అమ్మాయి ఆంగ్లంలో రాసిన గ్రంథాన్ని ఆవిష్కరించడం విశేషమన్నారు.



గోలి అంజన రాసిన 'బ్రెయిన్ వెంచర్స్'ను ఆవిష్కరించిన దృశ్యం

## అమ్మవారి ఘటం శోభయాత్రలో బీఆర్ఎస్ నేతలు



గౌలిగూడ అమ్మవారి ఘట్టం శోభయాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్ కుమార్‌గౌడ్ ఆలయ కమిటి ప్రతినిధులు

**బేగంబజార్, జూలై25ప్రభాతవార్త:**

ఆషాడ మాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతియేటా మాదిరిగానే ఈయేడు కూడా గౌలిగూడ మహంకాళి ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘట్టం శోభయాత్ర భక్తిశ్రద్ధలమధ్య నిర్వహించారు. గౌలిగూడలో ప్రారంభమైన ఘట్టం శోభయాత్ర గౌలిగూడ, జగ్జీవన్‌రామ్, ప్రాంతాలల్లో ఇంటింటికి వెళ్లిన అమ్మవారి ఘట్టానికి భక్తులు సాకాలు పోసి, హారతులు ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గం నాయకులు ఆలయ కమిటి వైస్‌చైర్మన్ ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీనివాస్, బల్‌కిషన్‌మాస్, లక్ష్మన్ పహిల్వాన్, శ్రీనివాస్, మహేష్‌కాకా, మహేష్‌గౌడ్, సునీల్, చింటు, సునీల్, కిరణ్, రాజు, శైలేష్, సంతోష్, రతన్, రామ్, బాబు, మహేష్, అనిల్, రవి బస్తీ యువకులు పాల్గొన్నారు. ఈనెల 28వ తేదిన బోనాలు, 29వ తేదిన గావు, రంగం, పోతురాజు తదితర పూజ కార్యక్రమాలు ఉంటాయన్నారు.

## ఆగస్టు8న "హలో మాల..ఛలో ఢీల్లీ"

**-జంతర్‌మంత్ వద్ద మహాధర్నా**

**-మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య**



సమావేశంలో మాట్లాడుతున్న చెన్నయ్య తదితరులు

**హైదరాబాద్, జూలై 25,ప్రభాతవార్త:**

తెలుగు రాష్ట్రాలల్లో ఎస్సీల వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో హలోమాల ఛలో ఢీల్లీ పేరుతో ఈనెల 8,9,10 తేదీల్లో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య తెలిపారు. ఈమేరకు గురువారం జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి తన రాజకీయ స్వార్థం కోసం దేశం మొత్తం మీద దళితులను విభించాలని చూస్తున్నారని దీన్ని దళితులందరూ సంఘటితంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. మూడురోజులపాటు ఢిల్లీలో జరిగే నిరసన కార్యాక్రమాలకు మాల, మాల ఉపకులాలకు చెందిన కార్యకర్తలు, అంబేడ్కర్ వాదులు, సామాజిక కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు మన్నే శ్రీధర్‌రావు, మాల ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గోపోజు రమేష్, మాలమానాడు ఉపాధ్యక్షులు తాలూక రాజేష్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ బింగి ఆనందరావు, బాలరాజ్, ఎలస్వామి, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేయింటింగ్ కాంట్రాక్టర్ హత్య కేసులో నిందితుడి అరెస్టు

**గచ్చిబౌలి, జూలై 25 ప్రభాతవార్త**

వట్టినాగుపల్లిలో హత్యకు గురైన పేయింటింగ్ కాంట్రాక్టర్ హత్య కేసులో నిందితుడిని గచ్చిబౌలి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు కథనం ప్రకారం...ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజ్‌కుమార్(44) నగరానికి వచ్చి వట్టినాగుపల్లిలో నివాసం ఉంటూ పేయింటింగ్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఉత్తరప్రదేశ్ నుంచి 6గురు కూలీలను తన వెంట తీసుకువచ్చి, స్థానికంగా పేయింటింగ్ కాంట్రాక్టులు పట్టుకొని వారి చేత పనులు చేయిస్తున్నాడు. కాగా మంగళవారం కూలీలతో కలిసి రాజ్‌కుమార్ మద్యం సేవించాడు. ఈ క్రమంలో కూలీ డబ్బులు ఇవ్వడం లేదని రాజ్‌కుమార్‌తో రాంసింగ్ అనే కూలీ గొడవకు దిగాడు. మిగిలిన వారు సర్దిచెప్పడంతో వివాదం సద్దుమణిగింది. ఇంటి వరండాలో పడుకున్న రాజ్‌కుమార్‌ను అర్ధరాత్రి సమయంలో రాంసింగ్ ఇనుప సుత్తితో తలపై కొట్టి దారుణంగా హత్య చేశాడు. రాజ్‌కుమార్ హత్య కేసులో 6గురు కూలీలను అదుపులోకి తీసుకున్న గచ్చిబౌలి పోలీసులు విచారించగా, రాంసింగ్ హత్య చేసినట్లు తేలింది. దీంతో నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

## తాగిన మత్తులో వ్యక్తిపై దాడి

**అఫ్జల్‌గంజ్, జూలై 25ప్రభాతార్త :** కోఠి ఆంధ్రా బ్యాంకు చౌరస్తాలో పుట్‌పాత్‌పై వ్యాపారం చేసుకునే బిఆర్ఎస్ నాయకుడిపై ఓవ్యక్తి తాగిన మత్తులో బ్లేడ్‌తో గాయపర్చిన సంఘటన సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం...ఆంధ్రబ్యాంకు చౌరస్తాలో పుట్‌పాత్‌పై వ్యాపారం చేసుకునే గోపాల్‌పై తాగిన మత్తులో సత్తార్ బ్లేడ్‌తో తీవ్రగాయపర్చడంతో అక్కడే ఉన్న కొందరు గోపాల్‌నుచికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో దాదాపు 24కుట్లు వేసినట్లు తెలిపారు. దాడివిషయం తెలుసుకున్న గోషామహల్ నియోజ కవర్గం బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్ కుమార్‌గౌడ్ బోడుప్పల్‌లోని హెల్త్‌కేర్‌లో చికిత్స పొందుతున్న గోపాల్‌ను పరావర్శించారు. దాడికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కోఠిలో ఉన్న సిటి వైన్స్‌ను మూసివేయాలని ఆనంద్‌కుమార్‌గౌడ్ ఎక్సైజ్ పోలీసులను డిమాండ్ చేశారు. కనీసం పార్కింగ్ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఎలా వైన్స్‌ను అనుమతి ఇస్తారని ప్రశ్నించారు. స్థానికుడిపై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించే విధంగా శాసనసభ్యులు టి.రాజాసింగ్ కూడా స్పందించాలన్నారు. ప్రధాన రహదారిలో ఉన్న సిటి వైన్స్‌ను తొలగించాలన్నారు.

## చిన్న చెరువులో దూకి వృద్ధురాలి ఆత్మహత్య

**ఉప్పల్, జూలై 25 ప్రభాతవార్త :**

అనారోగ్యంతో బాధపడుతున్న ఒక వృద్ధురాలు చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామంతాపూర్ చిన్న చెరువులో బుధవారం మధ్యాహ్నం గుర్తు తెలియని వృద్ధురాలు చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అయితే గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అయితే రామంతాపూర్ అరవిందనగర్‌కు చెందిన అంజయ్య (76) అనారోగ్యం కారణంగా చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి భర్త మృతి చెందాడని, ఒక కుమారుడు ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE XX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.
O.S.NO. 3392 OF 2024

Between:-
1. **Smt. N. Shobha Rani,** W/o. Late N.Sureshwar, aged about 58 years, Occ: Household, R/o. H.No.5-2-1049, N.S.Road, Hyderbad-1, TS.
2. **N. Sunil Kumar,** S/o. Late N. Sureshwar, aged about 46 years, Occ: Private Service, R/o. H.No.5-2-1049, N.S.Road, Hyderbad-1, TS.
3. **Mrs. Vandana Bonthapally,** D/o. Late N.Sureshwar, W/o. Late Saroj Kumar Bonthapalli, aged 45 years, Occ: Household, R/o. H.No.8-7-103/2, 2nd Floor, Sri Durga-12, Nilayam, Road No.1, Mallikarjuna Colony, Old Bowenpally, Secunderbad-11. ...Plaintiffs.

AND

1. **The Tahsildar,** Nampally Mandal, Nampally, Hyderaad, TS.
2. **The Branch Manager,** SBI, Osmangunj Branch, SL Towers, NS Road, Osmangunj, Hyderabad-12, TS
3. All concerned.
4. **Smt. Naga Kavitha,** D/o. Late N. Sureshwar, W/o. ThotaRajeshwar Rao, aged 48 years, R/o. H.No.5-2-1049, N.S.Road, Hyderabad, TS, presently residing in Australia. ...Defendants.

To:
**All concerned. ...Defendant No.3**

The above named plaintiffs had filed the above suit O.S.No.3392 of 2024 on the file of the Hon'ble XX Junior Civil Judge, city civil court, at: Hyderabad, for declaration to declare that the plaintiffs and Defendant No. 4 are the legal heirs of Late N.Sureshwarand for other reliefs. The said suit **O.S.No.3392 of 2024** is posted to **16-10-2024** for the objections, if any from the objectors, before the said Hon'ble Court either in person or through an Advocate at 10-30 A.M. failing which the matter will be decided ex-parte.

(By order of the Court)

**M/S. NAGA ANIL KUMAR, P.S. TEJAS**
(O): Flat No. 214, Lingapur House, Himayathnagar, Hyderabad-29, TS.
E-Mail: naga_anilkumar2000@yahoo.com
Cell: 9849240738, 8885264330
ADVOCATES FOR PLAINTIFFS

**MATURI VENKATA SUBBA RAO (MVSR) ENGINEERING COLLEGE**
(Autonomous)
(Sponsored by Matrusri Education Society, Affiliated to Osmania University
Nadergul, Hyderabad-501510. www.mvsrec.edu.net)

**SPOT ADMISSIONS - TGECET-2024**

**Few Seats are available in BE-2/4 (Lateral Entry)**
Candidates may attend for Spot Admissions on 30-07-2024 at the college campus at 10.00 am. Admissions will be made as per guidelines of the Convenor, TGECET-2024.
For Details visit our website : **www.mvsrec.edu.in.**
Date: 26.07.2024
Sd/- Principal

## శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, జూలై 25 ప్రభాతవార్త :** రామంతాపూర్ భరత్‌నగర్‌లోని శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల ఉత్సవాల సందర్భంగా జరిగిన ఈ పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని పూజలు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ శ్రీ రేణుకాఎల్లమ్మ ఆలయం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉత్సవాలకు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు గంధం నాగేశ్వర్‌రావు, సాయిజెన్ శేఖర్, రాజు యాదవ్, సూరం శంకర్, బోసాని పవన్, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, రాజు, సంతోష్, ప్రవీణ్, పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

## సమస్యలు వెంటనే పరిష్కరించాలి : పవన్



జడ్‌సి హేమంత్‌కేశవ్‌పాటిల్‌కు వినతిపత్రం అందజేస్తున్న పవన్‌కుమార్

**ఎల్.బి.నగర్, జూలై 25 ప్రభాత వార్త :** డివిజన్ పరిధిలో పేరుకు పోయిన సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్‌ను గురువారం కలిసిన కార్పొరేటర్ డివిజన్ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి కాలనీలలో అనేక సమస్యలు నెలకొన్నాయని, పురాతన రోడ్లు వర్షాలకు కొట్టుకుపోయాయని, డ్రైనేజ్‌లైన్ కోసం గుంతలు తీసి మరమత్తులు చేయకపోవడంతో రోడ్లన్నీ బురదగామారి ప్రజలు నడవలేని స్థితిలో ఉన్నాయన్నారు. నూతన సీసీ రోడ్లను వేయాలని కోరారు. రాఘవేంద్రకాలనీ ఆర్‌సిసి పైప్‌లైన్, న్యూ నాగోల్ కాలనీ నుంచి సమతాపురి కాలనీ వరకు వేయాలని కోరారు. శివమ్మ నగర్‌కాలనీ, శ్రీశివశంకర్‌కాలనీ కమ్యూనిటీహాల్ మంజూరు చేయాలన్నారు. డివిజన్ పరిధిలో లోతట్టు ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయని భారీ వర్షాలు కురుస్తుండడంతో కాలనీలో గుంతలు ఏర్పడి జలమయంగా మారుతున్నాయని అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## 28న రామంతాపూర్‌లో బోనాల ఉత్సవాలు



బద్ది పోచమ్మ ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించిన దృశ్యం

**ఉప్పల్, జూలై 25 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లో ఈనెల 28న బోనాల ఉత్సవాలకు ఆలయాలు సర్వంగాసుందరంగా ముస్తాబవుతున్నాయి. బోనాల ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల్లోని ఆలయాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. పోతరాజుల నృత్యాలు, డప్పుల హోరు, నెత్తిన బోనాలతో మహిళలు సందడి చేయనున్నారు. బోనాల ఉత్సవాల సందర్భంగా రామంతాపూర్ టివి స్టూడియోవద్ద ఉన్న నల్లపోచమ్మ ఆలయం, గోఖులేనగర్‌లోని శ్రీ మహాకాళి అలయం, నెహ్రూనగర్‌లోని బద్ది పోచమ్మ, ఊరపోచమ్మ ఆలయం, బంగారు మైసమ్మ, రక్త మైసమ్మ, బాలకృష్ణనగర్ లోని కనకదుర్గ తదితర ఆలయాలను సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. కట్ట మైసమ్మ ఆలయంలో ఆలయ చైర్మన్ బండారు వెంకట్రావ్ ఆధ్వర్యంలో, బద్దిపోచమ్మ ఆలయంలో చైర్మన్ సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. **ఉప్పల్ కల్యాణపురిలో...** కల్యాణపురి, బ్యాంక్ కాలనీ, సీతారామకాలనీలో బోనాల ఉత్సవాలకు ఆలయాలను సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. బ్యాంక్ కాలనీలోని శ్రీ దుర్గామాత ఆమ్మవారి ఆలయంతోపాటు, సీతారామ కాలనీలోని ఆలయంలో కూడా బోనాల ఉత్సవాలు నిర్వహిస్తారని ఆలయ కమిటి నేతలు తెలిపారు. అదే విధంగా హబ్సిగూడలోని పలు ఆలయాలను కూడా బోనాల ఉత్సవాలకు ముస్తాబు చేశారు.

## క్రిమి కీటకాలు ప్రబలకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి : డిజిఎం శ్రీనివాస్



కాలనీల్లో పర్యటిస్తున్న జలమండలి, అధికారులు, నాయకులు

**మలక్‌పేట, జూలై 25 ప్రభాతవార్త :** వర్షాకాలం నేపథ్యంలో అధికంగా కురుస్తున్న నేపథ్యంలో నీటిలో క్రిమి కీటకాలు ప్రబలకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జలమండలి క్వాలిటీ విభాగం డిజిఎం ఎ.శ్రీనివాస్ పేర్కొన్నారు. మూసారాంబాగ్ డివిజన్ అంబేద్కర్ బస్తీ, ఫ్రెండ్స్ కాలనీ, వడ్డెర బస్తీ, వాంబే కాలనీ తదితర ప్రాంతాల్లో జలమండలి అధికారులు, సిబ్బంది, బిజెపి నాయకులు బొక్క మధుసూదన్‌రెడ్డి తదితరులతో కలిసి ఆయన పర్యటించి స్థానిక ప్రజలకు క్లోరిన్ టాబ్లెట్లను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాఉ కురుస్తుండడంతో నీటిలో క్రిములు, కీటకాలు ఎక్కువగా ఉత్పత్తి అవుతున్నాయని మంచినీటి నాణ్యతను పరిక్షించడం జరిగిందన్నారు. టాబ్లెట్ల వాడకం, వాటి ఉపయోగాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జలమండలి మేనేజర్ వెంకటేష్, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ అహ్మద్ పాషా, సిబ్బంది శివరాం తదితరులు పాల్గొన్నారు.

## నేడు లయన్ 320ఎ గవర్నర్ ప్రమాణ స్వీకారం

**మలక్‌పేట, జూలై 25 ప్రభాతవార్త :** లయన్ 320ఎ గవర్నర్, కార్యవర్గ సభ్యుల పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఈ నెల 26వ తేదీ శుక్రవారం శంషాబాద్‌లోని ఎస్ఆర్ క్లాసిక్ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా గవర్నర్ డాక్టర్ డి. కోటేశ్వరరావు పేర్కొన్నారు. మలక్‌పేట ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ అంతర్జాతీయ అధ్యక్షుడు, లయన్ ఫబ్రిసియో అలవిరా దంపతులు హాజరు కావడం దేశ చరిత్రలోనే అపురూప ఘట్టమని, వీరితోపాటు అంతర్జాతీయ డైరెక్టర్లు జి.బాబూరావు, సునీల్‌కుమార్‌లు గౌరవ అతిథులుగా విచ్చేయనున్నారని పేర్కొన్నారు. లయన్స్ 320ఎ జిల్లాలోని 92 లయన్స్ క్లబ్బుల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని జిల్లాలోని సభ్యులందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## బాలాపూర్‌లో ఘనంగా బోనాల పండుగ



బోనమెత్తిన మేయర్ పారిజాత, పూజలు చేస్తున్న అమరేందర్‌రెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, జూలై 25 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ గ్రామంలో గురువారం ఆషాఢ మాస బోనాల పండుగ ఘనంగా జరిగింది. ప్రతి సంవత్సరం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర జరిగిన తర్వాత వచ్చే మొదటి గురువారం ఈ గ్రామంలో బోనాల పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ క్రమంలో స్థానిక గ్రామ, కాలనీల ప్రజలు భక్తి శ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించారు. అదే విధంగా టిపిసిసి కార్యదర్శి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే యెల్మేటి అమరేందర్‌రెడ్డి బాలాపూర్‌లోని మహంకాళమ్మ, పోచమ్మ, కట్ట మైసమ్మ, రేణుక ఎల్లమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ నివాసి రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి కుటుంబ సమేతంగా స్థానిక మహంకాళమ్మ, పోచమ్మ అమ్మవార్లకు బోనం సమర్పించారు.

## విధ్యార్థులు చదువుతోపాటు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి : ఇన్‌స్పెక్టర్



విధ్యార్థులను అభినందిస్తున్న నాచారం ఇన్స్‌పెక్టర్ రుద్వీర్ కుమార్

**నాచారం, జులై 25 ప్రభాతవార్త:** విద్యార్థులు బాల్యం నుంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని నాచారం ఇన్స్‌పెక్టర్ రుద్వీర్‌కుమార్ పేర్కొన్నారు. నాచారంలోని కమలా మెమోరియల్ హైస్కూల్లో గురువారం సందడిగా స్కూల్ క్యాబినెట్ కార్యక్రమాన్ని కరస్పాండెంట్ రిజ్వాన్ అన్సారే అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఇన్స్‌పెక్టర్ రుద్వీర్‌కుమార్ హాజరయ్యారు. క్యాబినెట్‌లో నూతనంగా ఎన్నుకున్న విద్యార్థులను అభినందించారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ రెడ్‌రోసెస్, ఫామ్రోక్స్, డాఫిడెల్స్, బ్లూబెల్స్ వంటి పేర్లతో గ్రూప్ సెలక్షన్స్ నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులతో కార్యదక్షత, రేపటితరానికి నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జాహెదా అన్సారే, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దావూద్‌ఖాన్‌గూడ దళితుల భూమి వారికే ఇప్పిస్తా: కాంగ్రెస్ ఇంఛార్జి కెఎల్‌ఆర్

**సరూర్‌నగర్, జూలై 25 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ దావూద్‌ఖాన్‌గూడలో దళితులు సాగుచేసిన భూములను తిరిగి వారికే ఇప్పిస్తానని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీనిచ్చారు. స్థానిక దావూద్‌ఖాన్‌గూడ సర్వే నెంబర్ 2లోని చెలక మైసమ్మ అమ్మవారి బోనాలు గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక దళితుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన కెఎల్‌ఆర్ అమ్మవారికి పూజలు చేసి మహిళలకు బోనం ఎత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు న్యాయం జరిపించి తీరుతానని స్పష్టం చేశారు. స్థానిక నాయకుడు గుడ్ల శ్రీనివాస్, భూబాధితుల ఆధ్వర్యంలో జరిగిన ఈ బోనాల ఉత్సవంలో ఏనుగు జంగారెడ్డి, కప్పాటి పాండురంగారెడ్డి, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, గట్టు బాలకృష్ణ, పుట్టగళ్ళ జగన్, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, కుంటి భాస్కర్, అమృతానాయుడు, ఇందిర పాల్గొన్నారు.

## దోమల వృద్ధి చెందకుండ వాటి నివారణకు చర్యలు చేపట్టాలి : కార్పొరేటర్ లచ్చిరెడ్డి



కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు

**వనస్థలిపురం, జూలై 25 ప్రభాతవార్త :** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ సాహెబ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం నిర్వహించిన జపనీస్ ఏన్సెఫలైటిస్ వ్యాక్సిన్ టీకా కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జపనీస్ ఎన్సెఫాలిటిస్ వైరస్ అనేది డెంగ్యూ, ఎల్లో ఫీవర్, వెస్ట్ నైల్ వైరస్‌లకు సంబంధించిన ఫ్లేవి వైరస్ అని ఇది దోమల ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. జపనీస్ ఏన్సెఫలైటిస్ వ్యాక్సిన్ 9 నెలల నుంచి 15 సంవత్సరాలు నిండిన వారికి టీకాను ఇస్తారని అన్నారు. దోమల వ్యాప్తి, నివారణ చర్యలు చేపట్టి, జ్వరాలు ప్రభావితం కాకుండా చూడాలని, దోమ తెరల వాడకంపై విద్యార్థులకు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన సాహెబ్ నగర్ డాక్టర్ మౌనిక, ప్రధానోపాధ్యాయులు దినేష్, రాధాకృష్ణరెడ్డి, నాయకులు రాజ్‌కుమార్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో థీమ్ పార్కు పనుల అభివృద్ధి



పనులను పరిశీలిస్తున్న అడిషనల్ కమీషనర్ సునందారాణి, కార్పోరేటర్ పన్నాల

**నాచారం, జులై 25 ప్రభాతవార్త:** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని థీమ్ పార్కులో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను గురువారం జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమీషనర్, హార్టికల్చర్ ఆఫీసర్ డా.సునందా రాణితో కలిసి స్థానిక కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పరిశీలించారు. ఇంజనీరింగ్ పనులైన వాకింగ్ ట్రాక్, పిల్లలు ఆడుకునే క్రీడా పరికరాలు, విద్యుదీకరణ పనులు పెండింగ్‌లో ఉన్నాయని కార్పోరేటర్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. పార్కులో చిన్న పాటి పనులు మినహాయించి మొత్తం పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్, మేనేజర్ లోకేష్, శ్రీవాణి, జెస్సితో పాటు నాయకులు పైళ్ల ప్రవీణ్, మెండ రఘు తధితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి : ఎమ్మెల్యే అహ్మద్ బలాల



లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, జూలై 25 ప్రభాతవార్త :** సిఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదలకు అండగా నిలుస్తుందని మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. నియోజక వర్గానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు సిఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బలాల అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం సహాయనిధి ద్వారా నిరుపేదలకు అత్యుత్తమ వైద్య సేవలు లభ్యమవుతున్నాయని ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద నీటి కాలువ పునరుద్ధరించి నాలాల పనులు చేపట్టాలి: చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి

**సరూర్‌నగర్, జూలై 25 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని డిపిఎస్ పాఠశాలకు సమీపంలో ప్రధాన రహదారి పక్కన ఆక్రమణకు గురైన సహజ వరదనీటి కాలువను పునర్ధరించాలని బడంగ్‌పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి నడికుడ యాదగిరి, కార్పొరేషన్ బిజెవైఎం అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డిలు డిమాండ్ చేశారు. వరద నీటి కాలువ నిర్మాణం కోసం శిలాఫలకం వేసినా పనులు జరపడంతో నిర్లక్ష్యవైఖరికి నిరసనగా గురువారం బిజెపి ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ ఆర్‌అండ్‌బి రోడ్డులో జోరువర్షంలో ఆందోళన నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడంగ్‌పేట్‌లో ప్రధాన వరద నీటి కాలువను పూడ్చి వేసినా అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవ్వరూ పట్టించుకోలేదని ఆరోపించారు. దేవతలగుట్ట తదితర ఎగువప్రాంతాల నుండి వచ్చే వరదనీరు బడంగ్‌పేట్ ప్రధాన రోడ్డులోని కల్వర్టుగుండా దిగువప్రాంతాలకు వెళ్లేదనీ అయితే ఈ కాలువను మట్టితో పూడ్చడంవల్ల వరద ముంపు సమస్య కలుగుతుందనీ దీని వల్ల కాలనీలు ముంపుకు గురవుతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంనుండి ప్రతిరోజూ కమీషనర్, మేయర్, డిప్యూటీ మేయర్ వెళ్తున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ ప్రాంతంలో కోట్లాది రూపాయలతో చేపట్టే వరద నీటి కాలువ కోసం గత 2022 డిసెంబర్‌లో నాటి ప్రభుత్వంలో మంత్రి కెటిఆర్ శిలాఫలకం వేసినా పనులు చేపట్టలేదని, ముమ్మందు భారీ వర్షాలు కురిసి కాలనీలు మునిగితే గానీ పట్టించుకోరా? అని ప్రశ్నించారు. వచ్చే ఎనిమిది రోజుల్లోగా కాలువ పునరుద్ధరణ చేసి యుద్ధ ప్రాతిపదికన నాలాల అభివృద్ధి పనులు చేపట్టాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణతో ముందుకు పోతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## రేపు మన్సూరాబాద్‌లో శ్రీ కంఠమహేశ్వర బోనాలు

**మన్సూరాబాద్, జూలై 25 ప్రభాతవార్త :** మన్సూరాబాద్ శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాల ఉత్సవాలను ఈ నెల 27వ తేదీ శనివారం నిర్వహిస్తున్నట్లు మన్సూరాబాద్ గౌడ సహకారం సంఘం అధ్యక్షులు, కంఠమహేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పాతూరి శ్రీధర్‌గౌడ్ తెలిపారు. బోనాల పండుగను పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ ఆలయం వద్దకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని, గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ ఉత్సవాలకు ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మదుయాష్కిగౌడ్, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, చింతల అరుణ సురేందర్ యాదవ్‌లతో పాటు తదితరులు హాజరవుతున్నారని తెలిపారు.

## ప్రజామోదయోగ్యమైన బడ్జెట్ : చిలుక

**తుర్కయాంజాల్, జూలై 25 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-25 వార్షిక బడ్జెట్ ఆకాంక్షలు, రాష్ట్రాభివృద్ధి, పేదల సంక్షేమాన్ని సమన్వయం చేసుకుని రూపొందించిన బడ్జెట్‌గా ఉందని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి తెలియచేశారు. వ్యవసాయ రంగానికి 72వేల కోట్లు కేటాయించి వ్యవసాయ చరిత్రలో ప్రభుత్వం మైలు రాయిగా నిలిచిందన్నారు. విద్య, వైద్యం, సంక్షేమంతో పాటు, నగర అభివృద్ధి కోసం 10 వేల కోట్లు కేటాయించి ప్రపంచ నగరాలకు దీటుగా హైదరాబాద్ నగరాన్ని హైడ్రాగా విస్తరించి పెట్టుబడులకు కేరాఫ్‌గా తీర్చిదిద్దడం కోసం ముఖ్యమంత్రి చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. ఆరు గ్యారెంటీలకు హామీ పత్రంగా ఈ బడ్జెట్ ఉందని, ఆర్భాటపు అంకెలు కాదని, వాస్తవపు లెక్కల బడ్జెట్ అని ఆయన పేర్కొన్నారు.

## ప్రభుత్వ భూమిని ప్రైవేట్ భూమిగా రిజిస్ట్రేషన్ చేసిన ఐదుగురు అధికారులపై కేసు నమోదు చేయాలని కుషాయిగూడ పోలీసులకు హైకోర్టు ఆదేశం..

**కుషాయిగూడ, జూలై 25 ప్రభాతవార్త :** ప్రభుత్వ భూమిని ప్రైవేట్ భూమిగా రిజిస్ట్రేషన్ చేసిన ప్రభుత్వ ఉద్యోగుల మీద క్రిమినల్ కేసులు నమోదు చేయడానికి ఎటువంటి ముందస్తు అనుమతి అవసరం లేదని హైకోర్టు స్పష్టం చేసిందని ప్రముఖ న్యాయవాది సుంకర నరేష్ స్పష్టం చేశారు. కాప్రా పూర్వపు తహశీల్దార్ ఎస్తేర్ అనిత, పూర్వపు సబ్ రిజిస్ట్రార్ రాజశేఖర్ రెడ్డి, పూర్వపు కాప్రా మండల సర్వేయర్ శ్రీష్మా, రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు శాలిని, పొనుగుబాటి విశ్వనాథ్‌లపై కేసు నమోదు చేయాలని కోర్టు ఆదేశించింది. ఈ అంశంపై విచారణజరిపి, అభియోగ పత్రం దాఖలు చేయాలని కుషాయిగూడ పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను న్యాయవాది సుంకర నరేష్ బుధవారం వెల్లడించారు. కాప్రా మండలంలో సర్వే నెంబర్ 199 లోని ప్రభుత్వ భూమిని సర్వే నెంబర్177లో పట్టా భూమిగా చూపిస్తూ కొంత మంది భూ ఆక్రమణ దారులతో కలిసి అప్పటి కాప్రామండల తహశీల్దార్ ఎస్తేర్ అనిత,మండల సర్వేయర్ శ్రీష్మా, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు శాలిని, పొనుగుబాటి విశ్వనాథ్ లు అధికారాన్ని అడ్డుపెట్టుకుని తప్పుడు ధ్రువపత్రాలు జారీ చేసి, పూర్వపు రంగారెడ్డి కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కుతూ ఇష్టారీతిన లొకేషన్ స్కెచ్స్ మ్యాప్ జారీ చేశారని తెలిపారు. అప్పటి సబ్ రిజిస్ట్రార్ రాజశేఖర్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ భూమిని ప్రైవేట్ భూమిగా రిజిస్ట్రేషన్ చేసారు. అధికారులు చేస్తున్న చట్ట వ్యతిరేక చర్యలను కుషాయిగూడకు చెందిన చప్పిడి కృష్ణారెడ్డి అనే సామాజిక కార్యకర్త ఈ విషయాన్ని పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ విచారణ జరిపి సదరు అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని నిర్ధారిస్తూ తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సిసిఎల్ఏ కమీషనర్‌కు తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా కృష్ణారెడ్డి కుషాయిగూడ పోలీస్ స్టేషన్ లో అవినీతి అధికారులపైన క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరుతూ ఫిర్యాదు చేసారు. కానీ పోలీసులు పట్టించుకోకపోవడంతో న్యాయవాది సుంకర నరేష్ ద్వారా మల్కాజిగిరి కోర్టు లో కేసు వేయగా ప్రభుత్వ అధికారుల మీద కేసు నమోదు చేయడానికి ముందస్తు అనుమతి తప్పనిసరి అని కింది కోర్టు ఆ కేసును తిరస్కరించింది. దీంతో న్యాయవాది సుంకర నరేష్ కింది కోర్టు ఉత్తర్వులు సుప్రీంకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించే విధంగా ఉన్నాయని హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని అడ్డుపెట్టుకొని విధుల్లో నేరానికి పాల్పడిన ప్రభుత్వ ఉద్యోగుల మీద క్రిమినల్ కేసు నమోదు చేయడానికి ఎవరి నుండి ఎటువంటి ముందస్తు అనుమతి అవసరం లేదని హైకోర్టు స్పష్టం చేసింది. కింది కోర్టు ఆదేశాలను రద్దు చేస్తూ నిందితులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పోలీసులు ఆదేశించింది. విచారణ చేపట్టి కోర్టులో నేర అభియోగపత్రం దాఖలు చేయాలని హైకోర్టు కుషాయిగూడ పోలీసులను ఆదేశించిందని బాధితుడి తరుపు న్యాయవాది సుంకర నరేష్ తెలిపారు.

## ఉప్పల్ సర్కిల్‌లో ఇష్టారాజ్యంగా సిసి రోడ్ల రోడ్ల తవ్వకాలతో ప్రజల అవస్థలు

### అధికారుల మధ్య సమన్వయలోపం



ఉప్పల్ కావేరినగర్ బ్రిడ్జి వద్ద అధ్వాన్నంగా తయారైన రహదారి

**ఉప్పల్, జూలై 25 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షాకాలంలో ఇష్టారాజ్యంగా చేపడుతున్న తవ్వకాల కారణంగా స్థానికులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఉప్పల్ కావేరినగర్ కల్వర్టు వద్ద గత ఏడాది కొత్త కల్వర్టు నిర్మాణం చేపట్టి సిసి రోడ్డు వేశారు. అయితే కల్వర్టు పక్క నుంచి వెళ్లిన మంచినీటి పైప్‌లైన్ దూరంగా జరిపేందుకు అధికారులు కొద్ది రోజులుగా పనులు చేపడుతున్నారు. ఇదే క్రమంలో కల్వర్టు వద్ద రోడ్డుకు అడ్డంగా తవ్వకాలు చేపట్టారు. తిరిగి మట్టి సరిగ్గా వేయకపోవడంతో అక్కడ బురదమయంగా మారిపోయింది. దీంతో ఈ దారిలో వెళ్లే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. జలమండలి అధికారులు పైప్‌లైన్లు వేసేందుకు కొత్తగా తవ్వకాలు చేసినట్లు ఇంజనీరింగ్ విభాగం అధికారులు చెబుతున్నారు. తాము కొత్త రోడ్డు వేసిన వెంటనే జలమండలి అధికారులు లీకేజీల పేరుతో తవ్వకాలు చేస్తున్నారని వారు పేర్కొంటున్నారు. ఉప్పల్ బీరప్పగడ్డ అంజనేయస్వామి ఆలయం వద్ద కుమ్మరిబస్తీలో కూడా నెల రోజుల క్రితం వేసిన రోడ్డును తవ్వి వదిలివేశారు. ఉప్పల్ బ్యాంక్ కాలనీ ప్రధాన రహదారిలో సిసి రోడ్డు తవ్వి నెల రోజులు గడుస్తున్నా ఇంత వరకు దీనిని పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి ఇప్పటికైనా గుంతల రోడ్లను పూడ్చివేయాలని స్థానికులు కోరుతున్నారు.

## వ్యాధుల పట్ల దూరంగా ఉండాలి : చిలుక



ప్రచారంలో పాల్గొన్న చిలుక ఉపేందర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, జూలై 25 ప్రభాతవార్త :** వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల పట్ల ప్రజల ప్రమాదంగా ఉండాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి సూచించారు. ఆర్కేపురం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్లో గురువారం ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో చిలుక ఉపేందర్‌రెడ్డి పర్యటించి ప్రజలకు డెంగ్యూ నివారణకై అవగాహన కల్పించి తగ్గు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ఈగలు, దొమలు వ్యాప్తి చెందకుండా పరిసరాల పరిశుభ్రత పట్ల అప్రమత్తంగా ఉంటే వ్యాధులకు దూరం కావచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ విభాగం సిబ్బంది నర్సింహ్మా, రాంబాబు, రాజు, ఎన్టీఆర్‌నగర్ ఫేజ్ అధ్యక్షులు రవి, కార్యదర్శి నాగరాజు, లక్ష్మణ్, వంగాల శ్రీకాంత్, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన



ఉచిత గుండె వైద్య శిబిరంలో పాల్గొన్న రోగులు

**మలక్‌పేట, జూలై 25 ప్రభాతవార్త :** కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కృష్ణమూర్తి తెలిపారు. గురువారం చాదర్‌ఘాట్‌లోని కేర్ హాస్పిటల్‌లో నిర్వహించిన ఈ శిబిరంలో 120 మంది పాల్గొని పలు వైద్య వరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. తెల్లరేషన్ కార్డు ఉన్నవారితో సహా మరికొందరికి తమ హాస్పిటల్‌లో ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. గుండె వైద్య నిపుణుడు డాక్టర్ శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ దురలవాట్లకు దూరంగా ఉంటూ, చక్కని ఆహార నియమాలు పాటిస్తే గుండె సంబంధిత సమస్యలనుంచి దూరంగా ఉండవచ్చన్నారు. గుండెకు సంబంధించి ఎలాంటి అనుమానం ఉన్నా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ వీరరాజు, ప్రమోద్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## రజకుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

**ఉప్పల్, జూలై 25 ప్రభాతవార్త :** రజక వృత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ల ఆశయ్య పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఉప్పల్ సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన రజక వృత్తిదారుల సంఘం సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రజకుల సంక్షేమానికి ప్రభురత్వం నిధులు విడుదల చేయాలని, రజకులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు. వృత్తులలో వచ్చిన మార్పులు వృత్తి శిక్షణ రజకులకు ఇవ్వాలని, మోడ్రన్ దోభిఘాట్లు నిర్మించాచాలని, రజక సొసైటిలకు రుణాలు, వృత్తిదారులకు రూ.పది లక్షలు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జ్యోతి మాట్లాడుతూ ఖాళీగా ఉన్న దోభి పోస్టులకు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు రవి, భాస్కర్, స్వరూప, ఈశ్వర్, లింగం, క్రాంతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు సకాలంలో టీకాలు వేయించాలి : కార్పొరేటర్ అరుణ



వాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

**సైదాబాద్, జులై 25 ప్రభాతవార్త:** పిల్లలకు సకాలంలో టీకాలు వేయించడం ద్వారా వారిని అనారోగ్యాల బారిన పడకుండా చాలా వరకు కాపాడుకోవచ్చని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. శంకేశ్వర్ బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విధ్యార్థులకు గురువారం బ్రెయిన్ ఫీవర్ వాక్సిన్(జె.ఇ.వాక్సిన్)ను ఇవ్వడాన్ని పరిశీలించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చంద్రయ్య, ఆశా వర్కర్ కవిత తదితరులు పాల్గొన్నారు.